


The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 208 TUESDAY 1st NOVEMBER 1949 వెల ఒకఅణా } Founder: K.NageswaraRao

మచిలీపట్నం, విజయవాడలకు తుపాన్ వల్ల విపరీత నష్టం

కృష్ణాజిల్లాల్లో పలుప్రాంతాల వరిపైరు పూర్తిగా ధ్వంసమైపోయినట్లు తెలుస్తున్నది

బందరులో బీభత్సస్థితి

మిల్లులకు ఫ్యాక్టరీలకు పశువులకు అపారనష్టం

అంధకార బంధురమైన నగరంలో నిరాశ్రయులైన ప్రజల దుస్థితి

బందరు, అక్టోబరు 29: అక్టోబరు 26 వ తేదీ మధ్యాహ్నం ప్రారంభమైన తుపానుగాలి, 27 వ తేదీ అర్ధరాత్రివేళకు [illegible], 28 వ తేదీ ఉదయం 7½ గంటలకల్లా కొంచెం [illegible] బందరులో ఎడతెరిపి లేకుండా [illegible] వర్షం కురిసింది.

[illegible] వర్షం పెనుగాలులతో వచ్చింది. మొదట ఈ గాలి [illegible]గా వీచి, తరువాత ఉత్తరదక్షిణాలుగా మారి, [illegible] తూర్పుకు గమనాన్ని మార్చుకుంది. [illegible] మైళ్ల వేగంతో ఈ గాలి ఆదిలో బయలుదేరి, [illegible] 72 మైళ్ల వేగందాకా దేకి, ఈ విధంగా నగరాన్ని [illegible] పెట్టింది.

[illegible] వల్ల, ఈ వానవల్ల [illegible] పట్టణంలోను, పరిసర [illegible] ల్లోను చాలా ఇళ్లు [illegible] వాయి. వేలకొలదిజనం [illegible] శ్రయులైనారు. పశునష్టం [illegible] గా కల్గింది. పూరిపాకలు, [illegible] సామరూపాలు [illegible] పోయినాయి. [illegible] వున్నాయో అంటే, పై [illegible] దెబ్బతిననిది ఇప్పుడు ఒక్కటిగూడా కనపడటంలేదు.

రాబర్ట్సన్ పేటకుందుదగ్గర మార్కెట్టు ఇప్పుడు స్మశానం లాగా కనపడుతున్నది. ఒక్క [illegible], ఒకబడ్డీ లేకుండా ఈ గాలి, ఈవాన తుడిచిపెట్టి పార వేసాయి.

ఫ్యాక్టరీలకు, ఇతర కర్మాగారాలకు అపారమైన నష్టం వాటిల్లింది. ఇంకొసరి [illegible] కట్టనంపూర్తికాని సినిమా హాలు మళ్ళీ పడిపోయింది.

నగరం అంతా జలమయమై పోయింది. పెద్దపెద్దరోడ్లన్నీ నీళ్లల్లో మునిగిపోయి నాయి. ఈ విధంగా జలం నగరాన్నంతా ఆక్రమించి వున్నందువల్ల మళ్ళీ కొన్ని ఇళ్లు నిన్న, ఇవ్వాళ కూలిపోయినట్లు వార్తలు వినబడుతున్నాయి.

టెలిఫోను, టెలిగ్రాఫ్ కార్యాలయాల్లో పనియంతా తడిసి పోయినాయి. పోస్టాఫీసుల్లోను, కోర్టుల్లోను, ఇతరప్రభుత్వ కార్యాలయాలలోను [illegible] [illegible] ఉద్యోగులు [illegible] టెలిఫోను వ్యవహారం సరిగ్గాపనిచేసేసావకాశం కనపడటంలేదు. టెలిగ్రాములను తాము ఎప్పుడు స్వీకరించ గలిగేది టెలిగ్రాఫ్ ఆఫీసు వారు చెప్పలేకుండా వున్నారు.

రైల్వే కాలనీ అంతా నీటిలో మునిగి పోయింది. ఇళ్ళన్నీ బాగా దెబ్బ తిన్నాయి. [illegible] బయలుదేరిన [illegible] ఇక్కడకు 27వ తేదీ రాత్రి [illegible] గంటలకు చేరింది. రైలుమార్గం పూర్తిగా దెబ్బతినడం చేత రైళ్ళరాకపోకలు ఎప్పటి నుంచి ప్రారంభమవుతాయో తెలియకుండా వుంది.

పట్టణంలో [illegible]

[4 వ పేజీ చూడుడు]



పండిత నెహ్రూ న్యూయార్కు విందులో అమెరికా వర్తక ప్రముఖులతో ప్రసంగిస్తున్న దృశ్యం.

విజయవాడ - వాల్తేరుల మధ్య రైళ్ల రాకపోకలకింకా ఆటంకం

రైల్వే ఆస్తికి నష్టం విపరీతమని అంచనా: పరిస్థితిచూచేందుకు వెళ్లినరైల్వేలారీ గాడితప్పి పడినందున ఒక రైల్వే అధికారికి గాయాలు

చెన్నపట్నం, అక్టోబరు 31: కలకత్తా లైనుపై విజయవాడ, వాల్తేరులమధ్య తీవ్ర నష్టము కలిగియున్న కారణముగా యింకా విజయవాడ వరకే రైళ్లు నడుచుచున్నవి. విజయవాడనుండి వచ్చేబండ్లు మామూలు వేళలకు వచ్చినయి. గ్రాండుట్రంక్ ఎక్స్ప్రెస్ మామూలు మార్గములో వెళ్లినది.

విజయవాడ అవల మరమతు స్పెషలు కూడా ఏర్పాటు సాధ్యం కాకున్నది. కావున యీదినం కొందరు రైల్వే ఇంజనీరింగ్ ఆఫీసరులు తదితర ఆఫీసర్లు వాల్తేరుకు దక్షిణమున రైలుమార్గంలో రావటానికి వీలున్నదా యనేసంగతి తెలిసికొనుటకై నేడు ఉదయం మదరాసునుండి విమానంలో విశాఖపట్నమునకు వెళ్లిరి.

విజయవాడ అవల రైల్వేఉద్యోగులు కొందరు పరిస్థితి గమనించుటకు మోటారు ట్రాలీలో వెళ్లుచుండగా ఆ ట్రాలీ లైను లేకపోయిన కారణమున క్రిందికి జారిపడినది. ఈ ప్రమాదమునందు ఒక రైల్వే ఆఫీసరు గాయపడెనని తెలియుచున్నది. విజయవాడ అవల లైనుకు రైల్వే ఆస్తికి చేకూరియున్న నష్టము అపరిమితముగా నున్నట్లు సమాచారము అందుచున్నది.

గుడివాడలో 12 గురి మరణం

గుడివాడ, అక్టోబరు 30: తుపానువల్ల ఇళ్లు పడిపోయి ఇక్కడ 12 మంది చనిపోయినట్లు తెలిసింది. సింగరాయపాలెం, కానుకొల్లు, గురజాల గ్రామాలలో కూడా ప్రాణ నష్టం కలిగినట్లు తెలియవచ్చింది. దోసపాడు కాలవలో శవాలు కొట్టుకు వస్తున్నట్లు కూడా తెలిసింది. ఇళ్ళు పడిపోవడం, పైర్లు చెడిపోవడంవల్ల కొన్ని లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనాలు వేస్తున్నారు.

మదరాసులో వాన

మదరాసు, అక్టోబరు 31: నేడుదయం 9-10 గం. మధ్య మదరాసులో విపరీతంగా వర్షం కురిసి పల్లంగానున్న బ్రాడ్వే, ట్రిప్లికేను హైరోడ్డు, గొల్లపేట మొదలగు [illegible] సీటు మునిగినవి. [illegible] గ్రాముల రవాణాకుగూడ కొంతసేపు ఆటంకం కలిగింది.

రైలు క్రింద చావు

చెన్నపట్నం, అక్టోబరు 31: ఈ నాటి ఉదయం [illegible] రైల్వేస్టేషనుదగ్గర 30 సంవత్సరముల మనిషి [illegible] ఫ్లాట్ఫారంపైన [illegible] క్రింద పడి చనిపోయెను.

తుపాను బాధితులకు సహాయార్థం రు. 2 లక్షల 45 వేల మంజూరు

రివెన్యూమంత్రి సీతారామరెడ్డిగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 31: మదరాసు ప్రభుత్వము తుపానువల్ల బాధపడుచున్న వారికి తక్షణ సహాయము నిమిత్తం రు 2 లక్షల 45 వేలు మంజూరు చేసినట్లు రివిన్యూమంత్రి శ్రీ కాలా వెంకట [illegible] సీతారామరెడ్డిగారు నేడు విలేఖరులకు తెలిపిరి.

ఈ విషయమును వెల్లడించుచు రివిన్యూ మంత్రి ఈ ప్రకటనచేసిరి. కొలది వారముల వ్యవధిలోనే ఆంధ్ర దేశమున రెండు ప్రమాదములు సంభవించెను. మొదటిదఫా వచ్చిన వరదలవల్లనే విపరీతమైన బాధలు సంభవించెను. ప్రభుత్వము అప్పుడు వెంటనే చర్య తీసుకొనెను. వివిధ శాఖలు బాధితులకు సహాయముచేయుచుండెను. ప్రభుత్వము ధనసహాయముకూడ మంజూరు చేసియున్నది. మరల ఈ వారములో తుపానువలన విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు [illegible] మార్గములు నిలిచిపోయినందున [illegible] ద్వారా [illegible] నుండి [illegible] తెలిసినది. [illegible] విశాఖపట్నం జిల్లాకు రు 75 వేలు, తూర్పు గోదావరికి 80 వేలు పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెరి రు 40 వేల రూపాయలను ప్రభుత్వము మంజూరు చేసినది.

ఇదిగాక ప్రభుత్వము రివిన్యూ బోర్డు సభ్యులను వెంటనే తుపాను తగిలిన ప్రాంతములలో పర్యటించి పరిస్థితులను పరిశీలించి తక్షణ సహాయము జరుగునట్లు చూడవలెనని కోరినది. అన్ని జిల్లాలలోను [illegible]

[5 వ పేజీ చూడుడు]

పల్లె ప్రాంతాల్లో కల్గిన అపార నష్టం

కొల్లిపరలో లక్ష రూపాయల నష్టం

కొల్లిపర, అక్టోబరు 30: తుపానువల్ల ఈ గ్రామములోని యిండ్లు చాలా భాగము పడిపోయినవి. ఒక పెద్ద [illegible] పడిపోయి 5 గొడ్లు చనిపోయినవి. పైరులు పూర్తిగా చెడిపోయినట్లుగా యున్నవి. సుమారు ఒకలక్షరూపాయలు నష్టముండవచ్చును. పొలములోనుండి [illegible] ఎక్కడ [illegible] పైరుదెబ్బతిన్నది. పసుపు తోటలకు పూర్తినష్టము గలదు.

మంగళగిరిలో

మంగళగిరి, అక్టోబరు 27: నిన్న రాత్రి నుంచి ఇక్కడ తుపానుగాలివానగానుండు గాలితో వాన మొదలుపెట్టి, [illegible] విపరీతమైన గాలి [illegible]. [illegible] కొన్ని పూరియిండ్లు [illegible] పడిపోయినవి.

కృష్ణాపురంలో 5 లేక 6 వేల నష్టం

కృష్ణాపురం(గన్నవరం తా॥) అక్టో 29: ఈ గ్రామమున 27 ఉదయంనుంచి వర్షం ప్రారంభమై మధ్యాహ్నంనుంచి ప్రచండంగా గాలివాన వచ్చి, కొన్ని పూరియిళ్లు పెంకుటిండ్లకంతులకు నష్టం కలిగింది. ఒక [illegible] గాలికి [illegible] పోయినవి. మొత్తం 5 లేక 6 వేల రూపాయలు నష్టం కలిగింది.

తెనాలిలో నష్టం

తెనాలి, అక్టోబర్ 29: ఇవ్వటి 27 వ తేది రాత్రినుంచి మిక్కుటమగు గాలితో వర్షము ప్రారంభమైనది. పూరియిండ్లు, పెద్దపెద్ద చెట్లు నేలకూలినవి. బజారు లన్నియు జలాకీర్ణములైనవి. [illegible] ప్రదర్శనలు ఆగిపోయినవి. నిన్న సాయంకాలం గాలివాన ఆగిపోయి [illegible] నేలకూలినది

పొన్నూరు ప్రాంతంలో పైర్లకు నష్టం

పొన్నూరు, అక్టోబరు 28: ఈ ప్రాంతాలలో 27, 28 తేదీలలో తుపానుగాలి వీచి ఎడతెరిపి వర్షం కురిసింది. 27 వ తేదీఉదయం 8 గంటలనుంచి 28 వ తేదీ ఉదయం 8 గంటలవరకు 12 అంగుళాలవర్షము రికార్డు చేయబడింది. తరువాత రెండుగంటలు కురిసింది. సుమారు సెకనుకు [illegible] వచ్చిన గాలి [illegible] గాలి వివరించి. ఇప్పటిదాకా ఈసుదున్న పైర్లు తుపాను గాలికి పూర్తిగా వంగిపోయినవి. చేలల్లో నీరు నిండిపోయినది. [illegible] నీరు ఒడ్డులను ఎగదట్టింది. [illegible] రోడ్డుమీద, [illegible] రోడ్లు మీద పెద్దపెద్ద చింతచెట్లు పడిపోయినవి.

రైల్వేస్టేషను [illegible]

5 వ పేజీ చూడుడు)

గంటకు [illegible] వరదల వల్ల కలుగుతున్న అపార నష్టం

[illegible] అదుపులో పెట్టేందుకు [illegible]

బంధురమై ప్రజల [illegible]

బుడమేరులో విపరీత వరదలవల్ల పలుప్రాంతాలు జలమయమై పోవుట

విజయవాడ, అక్టోబరు 29: గురువారం మధ్యాహ్నం నుంచీ విజయవాడ 28 గంటల సేపు ఇంతకుముందు ఎన్నడూ కనీ వినీ ఎరుగనంత తీవ్రమయిన తుపాను దెబ్బకు గురి అయింది. తుపాను గాలి గంటకు 60, 80 మైళ్ళ వేగాన రొదచేస్తూ వీచింది. దెబ్బ తినని ఇల్లూ, పడిపోని పాకా లేదంటే అతిశయోక్తి కాదు. ఆ రాత్రి 8 గంటల నుంచీ పట్నానికి బయటి ప్రాంతాలతో ఎట్టి సంబంధమూ లేకుండా పోయింది. టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగలు తెగిపోయాయి. ఎలెక్ట్రిక్ తీగలు తెగిపోయి పట్టణమంతా అంధకార బంధురమై పోయింది. ఎంతో నష్టం వాటిల్లింది ఇంత సేపు తుపానుగాలి వీచడము, ఇంత నష్టం కలగడము ఎన్నడూ జరుగలేదనవచ్చు. దాదాపు లక్షమంది ప్రజ నిరాశ్రయులు, నిరాధారులు అయిపోయారు.

పట్నంలో టెలిఫోను, ఎలెక్ట్రిక్ తీగలు తిరిగి ఏర్పరచడమే 3 రోజులు పడుతుందని అధికారులు అంటున్నారు. గురువారం రాత్రి 11 గంటలకు, ఎలెక్ట్రిక్ తీగలు తెగిపోవడం వల్ల, పట్నం అంతా అంధకారబంధురమై పోయింది. 10 గంటల నుంచి గాలివరవడి విపరీతం కావడం వల్లనూ, ఈ కటికచీకటివల్లనూ, అంతంత మాత్రపు ఇళ్లలో వుండేవారు కొంచెం బలమైన చోటులకు పోయి తలదాచుకోవడానికి కూడా అవకాశం లేకపోయింది. మర్నాడు సాయంత్రం 6 గంటల నుంచి తుపాను తగ్గుముఖం పట్టింది. ఎన్నో చెట్లు పడిపోవడంవల్ల పట్నంలో దారులకు ఆటంకం ఏర్పడింది. మారుతీ సినిమా హాలుకు చాలా నష్టం కల్గింది. [illegible] పడిపోయెను. రైల్వేస్టేషను బాగా దెబ్బతిన్నది. పాసెంజర్ షెడ్లు, పార్సిల్ ఆఫీసు, రైల్వే పోలీసు స్టేషను, ఆర్. ఎం. ఎస్. ఆఫీసు, ఇండియన్ రెస్టారెంటు ఉన్న భవనాలు అనవాలు లేకుండా పోయాయి. స్టేషను ఆవరణలోని టెలిగ్రాఫ్, టెలిఫోన్ స్తంభాలన్నీ పడిపోయాయి. డి. టి. ఎస్. ఎం. ఎస్ [illegible], [illegible] డి. టి. ఎస్. [illegible] వారం ప్రొద్దున తుపానులోనే [illegible] లైట్ ఇంజనులో [illegible] వెళ్ళి, మార్గంలోని అవరోధాలను తొలగించి, గురువారం రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి కృష్ణాకెనాల్ స్టేషనులో చిక్కుపడిపోయిన మెయిలుబండి తిరిగి ఇక్కడికి వచ్చే వీలు కలిగించారు.

నిజాం సంస్థాన రైల్వే మార్గంలోనూ, విజయవాడ-వాల్తేరు రైలుమార్గంలోనూ ఏ రైలు ఎక్కడ ఉన్నదీ ఇక్కడి అధికారులకు అంతు పట్టలేదు. రైల్వే అధికారులు మద్రాసులోని అధికారులతో వైర్లెస్ ద్వారా మాట్లాడ గలగడంకూడా సికిందరాబాదునుండు [illegible]. ఒక రైల్వే అధికారి లైట్ ఇంజన్లో నిన్న పొద్దున గన్నవరంవరకూ వెళ్ళాడు. ఆ పైన పోవడానికి, కనుమాపువేరులో రైలుమార్గం అంతా 2 అడుగులనీటిలో మునిగిపోవడంవల్ల వీలు లేకపోయిందట. గన్నవరం అవతల ఉన్న చెరువులకట్టలు తెగి రైలుమార్గానికి నష్టం కలిగిందట. ఆ ఉద్యోగి ఇక్కడినుంచి మచిలీపట్నం పోయే రైలుమార్గంలో నిడుమానూరు వరకూ వెళ్ళగలిగాడు. బుడమేరు పొంగినందువల్ల రైలుమార్గం 5 మైళ్ళ మేరనీట మునిగిపోయిందట. అందువల్ల విజయవాడ-మద్రాసులమధ్య మాత్రమే రైళ్ళ రాకపోకలు సాగుతున్నవి.

బుడమేరులో విపరీత వరద

బుడమేరులో ఇంతవరకూ ఎన్నడూ రానంత విపరీతవరద వచ్చింది. ఇందువల్ల ఈ పట్నం ఉత్తర ప్రాంతమంతా, అంటే, నిజాం రైలుమార్గం అవతల, జలమయమై పోయింది. మీటరుగేజి ఇంజన్ షెడ్, ఆంధ్రా సిమెంటుఫ్యాక్టరీ, ఆ చుట్టుపట్లనున్న రాజరాజేశ్వరీపేట, కంసాలిపేట నీట మునిగిపోయాయి. ఎలెక్ట్రిక్ దీపాలు బ్రద్దలై చెదరిపోయాయి. చాలా స్తంభాలు మెలికలు తిరిగి పోయాయి. పెనుగాలి, [illegible] రైవస్ కాలువలో పోతున్న రెండు బోట్లు సిమెంటురోడ్డు వంతెనవు కొట్టుకొని మునిగిపోయాయి. బజారు దుకాణాలు బ్రద్దలై పోవడమో లేక క్రిందులై పోవడమో జరిగింది. ఇనపరేకులు గాలికి ఫర్లాంగుల కొలదీ దూరం ఎగిరిపోయాయి. ఒక మోటారు కంపెనీ తాలూకు వర్కుషాపులోని రెండు షెడ్లు కూలిపడిపోయి కొత్తకార్లు రెండు, మరమ్మతు కోసం వచ్చిన కార్లు ధ్వంసమై పోయాయి.

నష్టం మొత్తం ఎంత ఉంటుందో అప్పుడే చెప్పవలనుపడదు. స్థానిక డి.ఎస్.పి. వి. నారాయణరావు, సర్కిల్ ఇన్స్పెక్టరు కె. ఎస్. రామారావు, పోలీసుల సహాయంతో, నిరాశ్రయులైన వారికి సాయంచేసి, స్థానిక మునిసిపల్ హైస్కూలులో ఆశ్రయం ఏర్పాటు చేశారు.

ఇక్కడనుంచి మచిలీపట్నం పోయే రోడ్డుపై, పలుచోట్ల చెట్లుపడి రాకపోకలు నిలిచిపోయాయి. వీటన్నిటినీ తొలగించడానికి ఒక వారం రోజులయినా పడుతుందన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయపు [illegible] ఉపాధ్యాయులు [illegible] విశాఖపట్నం బయలుదేరారు. [illegible] ఇక్కడ ఆగిపోయారు. [illegible] వీరిలో ఆర్థికమంత్రి బెజవాడ [illegible] రెడ్డిగారొకరు.

రాష్ట్రపతిచే గాంధీ విగ్రహ ఆవిష్కరణ

హరిజనులకు మహాత్ముని సేవా ప్రశంస

డాక్టర్ పట్టాభిగారి ప్రసంగం

మదరాసు, అక్టోబరు 30: ఆది ఆంధ్ర సేవాసంఘము యాజమాన్యమున త్యాగరాయనగర్ గాంధీ భవనములో శనివారం సాయంత్రం గాంధీ విగ్రహమును ఆవిష్కరించుచూ మహాత్ముడు హరిజనులకు చేసిన వారిలో కలుగచేసిన మహత్తరమైన మార్పులను వివరించిరి.

మహాత్ముడు స్వారాజ్యస్థాపనకు అస్పృశ్యత ... ము పద్ధతి ...

... పెరుగుచున్నది. ఇటువంటివారికి నివాసములు ఏర్పరచుటకు ప్రభుత్వము ఒక ప్రణాళికను వేసుకొని పనిచేయవలెనని సూచించిరి.

శ్రీయుతులు యస్. యన్. రాఘవులు పద్మనాభ చెట్టిగార్లుకూడ ఉపన్యసించిరి.

సస్యాభివృద్ధి రాష్ట్రప్రభుత్వ స్కీము

సస్యాభివృద్ధికై పెట్టబడినటువంటి స్కీములతోబాటు బావులస్కీమునుగురించి శ్రద్ధవహించవలెననికూడ ప్రభుత్వము వృత్తవ్య చేసినది. 1949-50 సం॥పు నూతన బావుల స్కీము జూలై, అగస్టు నెలలలో అమలులో వున్నది. 1949 జూలైలో రు 22,20,075 లు సబ్సిడీ ఋణములు 3830 బావులు 10 చెరువుల నిర్మాణమునకు 19 పాతచెరువుల మరమ్మతుల నిమిత్తం పంపిణీ జరిగెను. జూలై నెలలో 2598 బావులు, 14 చెరువులు త్రవ్వబడెను. 16 పాతచెరువుల మరమ్మతు జరిగెను. నివేదిక కాలములో 2624 యా. లు సాగుక్రిందికివచ్చి 587 టన్నుల ఆహార ధాన్యములు వుత్పత్తి అయినవి. నీటిపారుదల ప్రణాళికల పరిశీలన చురుకుగా జరుగుచున్నా, బావులస్కీము నిర్వహణలో వచ్చే ఇబ్బందులను తొలగించుటకు ప్రభుత్వము చర్యలు తీసుకొన్నది.

జూలై, అగస్టు నెలలలో అధికాహారోత్పత్తి నియమములక్రింద ఆహారము పండించుటకు 15486 యకరములు దఖలుచేయబడెను. 2642 యకరములు సాగుక్రిందికి వచ్చినవని ప్రభుత్వము ప్రకటించినది.

ట్రాక్టర్లుకొనుటకు గ్రాంటు

సస్యాభివృద్ధి ప్రణాళికక్రింద ఈ సంవత్సరము ట్రాక్టర్లు, పరికరములు ... చేయుటకు రూ. 20 లక్షల ... వేలను ప్రత్యేకించవలెనని ప్రభుత్వం వృత్తవ్య చేసెను.

మదరాసులో సిమెంటు ఉత్పత్తి

...

భారతసైన్య కదలిక

...

ప్రస్తుత ఫిలింనిర్మాణ పద్ధతులు: మద్రాస్ గవర్నరుగారి విమర్శ

దక్షిణ భారత సినీ టెక్నిషియన్ల సమ్మేళన ప్రారంభోపన్యాసం

చెన్నపట్నం, అక్టోబరు 30: గవర్నరు భావనగర్ మహారాజాగారు నేడు దయం జెమినీ స్టూడియోలో దక్షిణభారత సినీ టెక్నిషియన్ల సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ, ఇంతవరకు మనదేశంలో ఫిలింనిర్మాణం క్రమపద్ధతిని జరగడంలేదనీ లాభార్జనదృష్టితో నిర్మాతలు అనుగుణంగానే ఫిల్ములు తయారవుతున్నాయనీ, ఫిలింనిర్మాతలు ఈ పద్ధతివదలి మంచిఫిల్ములు తీయాలనీ అన్నారు. ప్రసిద్ధ సినిమాఫోటోగ్రాఫర్ కె. రామనాథ్ అధ్యక్షత వహించారు. ఘంటసాల వెంకటేశ్వరరావుగారు ప్రార్థనచేసిన తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షుడు డైరెక్టరు ... ప్రసాద్ గారు ప్రతినిధులకు ... దక్షిణ భారతదేశంలో ...

... ఆహ్వానసంఘ కార్యదర్శి, పి. ఎస్. కుమారస్వామి రాజా, ఆర్. ఆర్. దివాకర్, సి. ఆర్. ...

గవర్నరుగారి ఉపన్యాసం

...

ప. గో. జిల్లాబోర్డు కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాలు

ఓబులిరెడ్డిగారికి బాపినీడు గారి జవాబు

...

సాయుధ రిజర్వు పోలీసు ఉద్యోగి అరెస్టు

...

"గాడ్సేను ఉరితీయటం గాంధీతత్వ విరుద్ధం"

హరిజన పత్రికలో మష్రువాలాగారి వ్యాసం

అహమ్మదాబాదు, అక్టోబరు 30:— "గాంధీ హంతకుడు" అనే శీర్షికతో నేడు హరిజన పత్రికా సంపాదకులగు కే. జి. మష్రువాలాగారు యీక్రిందిరీతిగా వ్రాసిరి.

గాంధిమహాత్ముని హత్యచేసిన హంతకుని ఉరితీయుట, కేవలం ధర్మశాస్త్ర దృష్టిలో చూచినప్పుడు మహాత్ముని మహత్తునే క్రిందుపరచినట్లగును. ఆయన దేశ గౌరవమునే హీనపరచినట్లగును. ...

ఇండియా ప్రభుత్వ దర్శన హుండీలు

నూటికి సాలుకు వడ్డీ రూ 1 చొ॥ ఆరుమాసాల వాయిదాబాండ్లు

బొంబాయి, అక్టోబరు 29: ఇండియా గవర్నమెంటు దర్శన హుండీలను కొన్నింటిని జారీ చేయుటకు నిశ్చయించినని తెలియుచున్నది. ఈగవర్నమెంటు బాండులను ఎవరు తీసుకొనివచ్చి చూపితే వారికి పైకము యివ్వబడును. అయితే యీ బాండుపత్రమునకు ఆరుమాసాలగడువు జారీచేయబడిన తేదీనుండి లెక్క చూడబడును. ...

టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు హైవేసు, కాకినాడా సూపరింటెండింగ్ యింజనీరుగారి చేత వారి ఆఫీసునందు 25-11-49 వ తేదీ సాయంకాలము 4 గంటల వరకు రాజమండ్రి కాకినాడా రోడ్డునందు మైలు 0/0 నుండి 10/6 వ మైలు వరకు (అనగా జగ్గంపేట ద్వారపూడికిని మధ్య) సిమెంటు కాంక్రీటు వేయుటకుగాను తీసుకొనబడును. టెండర్లు పైచెప్పిన తేదీ సాయంకాలము 4 గంటల 15 నిముషముల నుంచి తెరువబడును అధికారములు పొందిన ఏజెంట్లు హాజరగుటకు అనుమతి యివ్వబడును.

పంపు వివరములు, నిర్ణీత ఫారములు, ...

సూపరింటెండింగ్ యింజనీయరు, (హైవేసు), కాకినాడా.

మొహరంలో హిందూ దేవుళ్ళ ఊరేగింపు

ప్రొద్దుటూరులో ప్రశాంతంగా జరుగుట

ప్రొద్దుటూరు, అక్టోబరు 29: 1917-వ సంవత్సరం తర్వాత మళ్ళీ ఈ సంవత్సరం, మొహరం పండుగలో వచ్చే ... అయిన నేటిరోజున స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలోని దేవుళ్లను మేళవాయిద్యాల నిషేధం లేకుండా ఊరేగించడం జరిగింది. స్థానిక సబ్ మేజస్ట్రేటు టి. జె. సాలమన్ పోలీసు అధికార్లు, బందోబస్తుతో ఉత్సవం జరిపించారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగింది.

ఆంధ్రక రాష్ట్రాల విద్యాసంఘం

చికాకోల్ ఐక్యరాజ్యసమితి దినోత్సవం

శ్రీ కాకుళం

ముత్తుస్వామి దీక్షితుని వర్ధంతి

భా. వ్ర. రా. సమితి ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం

డా॥ రాధాకృష్ణ క్రైస్తవ భవన సందర్శనం

'రాష్ట్రంలోని ధార్మికభవనాలన్నీ ప్రజోపయోగ కేంద్రాలు కావాలి'

ఏలూరులో డా॥ రాజన్ ఉద్బోధ: ప. గో. జిల్లా ఆస్పత్రిభవనముల శంకుస్థాపన

ఏలూరు, అక్టోబరు 27: మదరాసు ఆరోగ్యశాఖామంత్రి డా॥ టి. ఎస్. ఎస్. రాజన్ గారు నిన్న ఉదయం మద్రాస్ నుండి తాడేపల్లిగూడెం వచ్చి, అక్కడ నుండి ఏలూరువచ్చారు. స్టేషనువద్ద వారికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ.) మాగంటి బాపినీడు (ఎం. ఎల్. ఏ.) జిల్లా బోర్డు అధ్యక్షులు మాగంటి సీతారామదాసు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి వద్దిపట్ల గంగరాజు, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు దుగ్గిరాల రాజశేఖరరావుగార్లు స్వాగతమిచ్చారు.

మంత్రిగారు ఉదయం తాడేపల్లిగూడెంలో కార్యక్రమం ముగించుకొని ఏలూరు వస్తూ త్రోవలో దెందులూరు గ్రామంలో స్థాపింపబడనున్న వైద్య ఆరోగ్య కేంద్రము నిమిత్తం ఆ గ్రామ నాస్తవ్యురాలు శ్రీమతి గారపాటి హైమవతమ్మగారు దానంచేసిన స్థలమున్న భవనము పరిశీలించారు. తాడేపల్లిగూడెం ...

కట్టడాల నిర్మించడం చాలా కష్టసాధ్యమైనదిగా ఉంది. వస్తువులు దొరక్కపోవడం, ధనాభావం మొదలైన అనేక ఆటంకాలు, రాష్ట్రప్రభుత్వాలకేగాక, కేంద్ర ప్రభుత్వాన్నికూడా బాధిస్తున్నవి. ఈ కారణాలవల్ల, కేంద్ర ప్రభుత్వంవారు, రాష్ట్రప్రభుత్వాలన్నీ తమతమ కట్టడముల నిర్మాణ ప్రణాళికల నన్నిటినీ పునరాలోచించి, మార్పులు చేయవలసి ఉంటుందని తెలియపర్చారు. ఈ ఉత్తరువులు ఈపరకే పథకమంతా నిర్ణయింపబడి, పని ప్రారంభమైన మీ ఆస్పత్రివంటివాటికి వర్తిస్తుందో లేదో చెప్పలేనుగాని, ముందు కట్టబోయే నాటి విషయమై ఆలోచించవలసివస్తుందని అనుకుంటున్నాను.

ముఖ్యంగా ఫ్యాక్టరీలలో తయారు చేసిన గృహభాగములతో నిర్మించే పోలయిస్తే కొక్కుప ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రప్రభుత్వం వారి ఉద్దేశమైయుంటుంది.

భారతదేశంలో, ముఖ్యంగా దక్షిణదేశంలో అనేక శతాబ్దాలక్రిందట మన ...

ఆస్పత్రిభవన శంకుస్థాపన

పౌరసన్మానము

వామపక్షాల కలయికకు తరుణం ఇదే!

స్వామీ సహజానంద ఉద్ఘాటన

కలకత్తా, అక్టోబరు 28: ముఖ్యమైన వామపక్షాల సంయుక్త సభ నేతాజీ భవనంలో సమావేశం అయినది. ఈ నేతాజీ భవనం నేతాజీ సుభాష్ చంద్రబోసు నివాస గృహము. భారతదేశంలో వివిధ వామపక్షాల తరపున 20 సంఘాల నుండి ప్రతినిధులు ఈసమావేశానికి హాజరైనారు.

సోషలిస్టు రిపబ్లికను పక్షానికి స్థాపకాధ్యక్షులయిన శరచ్చంద్రబోసు ప్రారంభోపన్యాసం ఈ సభలో చదవబడింది.

శరత్‌బోస్ ఉద్బోధ

అమెరికా రక్షణ వ్యయం

1558 కోట్ల డాలర్లు మంజూరు

బిల్లుపై ట్రూమన్ సంతకం

వాషింగ్టన్, అక్టోబరు 29: అమెరికా సైనిక శాఖకు, దాని అనుబంధశాఖకు 15,585,863,498 డాలర్ల ధనాన్ని మంజూరు చేస్తూ అధ్యక్షుడు ట్రూమన్ ఈ రోజు ఒక బిల్లుపైన చేవ్రాలు చేశారు. యుద్ధానంతరం యింత పెద్ద మొత్తాన్ని ...

గంటలు [illegible]
విరోధి నామ సం॥ కార్తీక శు ఏకాదశి
1949 సం॥ నవం॥ 1 మంగళవారం
మం॥ ఏకాదశి ప 4-13 పూర్వాభా రా 8-57
వర్జ్యం ప 8-12 ల 10-0 వ.
శు॥ ద్వాదశి నవం॥ 2 బుధవారం
బు॥ ద్వాదశి సా 5-49 ఉ భా 24-0 వర్జ్యం
ప 2 47 ల 4 36 వ.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ కార్తీక శు॥ ఏకాదశి
మంగళవారం

తమిళకాంగ్రెస్ తీర్మానం

నాయకత్రయ నివేదికపై కాంగ్రెస్ కార్యవర్గము అక్టోబరు 5 వ తేదీ చేసిన తీర్మానమును అనుసరించి తమిళ కాంగ్రెస్ సంఘము ఆంధ్రరాష్ట్రనిర్మాణముపై తన యభిప్రాయమును విస్పష్టముగ, అసందిగ్ధముగ ప్రకటించెను. చెన్నపట్టణము ప్రధానముగ తమిళపట్టణము గనుక ఆంధ్రులు నగరముపై పూర్తిగ తమ హక్కులను, అనుమానములకు ఆస్కారము లేకుండ వదులుకొనవలెనను హెచ్చరికకు యథార్థమునకు నాయకత్రయ నివేదిక నామోదించు తీర్మానమున స్థానము వుండరాదు. ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు వీలుగ నాయకత్రయ నివేదికయందలి షరతులు ఎంతవరకు పాలింపబడినవి అను విషయము పైననే ఆంధ్ర, తమిళ కాంగ్రెస్ సంఘములు, చెన్నరాష్ట్రప్రభుత్వము తమ యభిప్రాయములను తెలుపవలసియున్నది. ఆ ప్రకారముగ తమిళనాడు కాంగ్రెస్ సంఘ తీర్మానమునందలి నాల్గవ భాగము మాత్రము సందర్భోచితముగ నున్నదని చెప్పవలెను. తీర్మానమునందలి ఒకటి, మూడు భాగములు నాల్గవ భాగమును అనుసరించి ఒక ప్రత్యేక కమిటీని నియమింపవలసిన యవసరమును తీర్చివేసెను.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు నాయకత్రయ నివేదిక విధించిన షరతులు ప్రధానమైనవి రెండే. మొదటిది: చెన్ననగరమునకు సంబంధించినది. రెండవది సరిహద్దులకు సంబంధించినది. ఆంధ్రులు చెన్ననగరముపై గల హక్కులను వదులుకొనిరా లేదా, వదులుకొనవలెనా యను విషయము రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానమే స్పష్టము చేయును. తమిళ కాంగ్రెస్ సంఘ మీ విషయమున ఏమి తీర్మానము చేసినను, కార్యవర్గ అంతిమ నిర్ణయము ఆంధ్ర కాంగ్రెస్ తీర్మానము పైననే ఆధారపడి యుండును. ఒక్క సరిహద్దుల విషయముననే తమిళ కాంగ్రెస్ తీర్మానము ఆంధ్ర రాష్ట్ర నిర్మాణములో ప్రాధాన్యము వహించును. లోగడ, జులైలో ఆంధ్ర ప్రజాపరిషత్తు క్రొత్త విధానమును సూచింపక పూర్వము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘము చెన్ననగరమును, చెంగల్పట్, ఉత్తర ఆర్కాట్ జిల్లాలందలి ఆంధ్ర ప్రాంతములను సరిహద్దు నిర్ణయసంఘ నిర్ణయమునకు వదలి, మిగత ఆంధ్ర జిల్లాలతో ప్రత్యేకాంధ్ర రాష్ట్రమును ఏర్పాటు చేయవలెనని తీర్మానించియుండెను. ఆ తీర్మానమును, మొన్న మధురలో సమావేశమైన తమిళ కాంగ్రెసు సంఘ తీర్మానము నందలి మొదటిభాగమును గమనించిన సరిహద్దుల విషయములో తాత్కాలిక ఏర్పాటుకు సంబంధించినంత వరకు ఆంధ్రులకు - తమిళులకు సమాధానము కుదిరినట్లు భావింపవచ్చును. కాని ఈనెల 11-వ తేదీన సమావేశము కానున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు లోగడ చేసిన తీర్మానమునకు భిన్నమైన తీర్మానము చేసిన రాష్ట్ర నిర్మాణము తిరిగి మొదటికి రాగలదు.

ఆంధ్రులకు, తమిళులకు ఇంక సమాధానము కుదరవలసి యున్నది ఒక్క చెన్నపట్టణము విషయముననే. ఈ విషయములో తమిళ కాంగ్రెసు ఎట్టి తీర్మానము చేసినను, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము పూర్వము చేసిన తీర్మానమునే తిరిగి ఆమోదించిన, నాయకత్రయ నివేదిక ప్రకారము ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు ఎట్టి ప్రతిబంధకము వుండజాలదు. చెన్నపట్టణమును ప్రత్యేకరాష్ట్రముగ చేసిన ఆంధ్రులు [illegible]మ హక్కులను వదులుకొనుట కిప్పటికి సిద్ధముగనే యున్నారనుటకు మొన్న శ్రీ ప్రకాశం పంతులుగారు సరిహద్దు సంఘయాజమాన్యమున జరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు థార్ కమిషను సిఫార్సులు సంతృప్తికరముగ అంగీకారయోగ్యముగ నున్నవని ప్రకటించిరి. థార్ కమిషన్ సూచనల ప్రకారము చెన్ననగరమును ప్రత్యేకరాష్ట్రముగ చేయవలెనని కోరుటకు అవకాశమున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు, నాయకత్రయ సంఘ సభ్యుడు అయిన డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ప్రెసిడెన్సీకళాశాలలో చేసిన ప్రసంగము వలన స్పష్టమగుచున్నది. ఆంధ్రకాంగ్రెసుసంఘ మీవిధముగ తీర్మానించిన కాంగ్రెసు కార్యవర్గమునకు, కేంద్ర ప్రభుత్వమునకును కూడ, తమిళ కాంగ్రెసు చెన్ననగరమును ప్రత్యేకరాష్ట్రముగ చేయుట కంగీకరింపవలెనని ప్రకటించుట కవకాశము వుండవచ్చును.

మధురలో జరిగిన తమిళ రాష్ట్ర కాంగ్రెసు సమావేశమునందు సభ్యులు ఎట్టి ప్రసంగములు చేసినను, గమనింపవలసియున్నది. నాయకత్రయ నివేదికపై చేసిన తీర్మానమే గనుక, చెన్నపట్టణము విషయములో ఆతీర్మానము అప్రస్తుతము అని చెప్పవలసియున్నది. ఆంధ్రులు చెన్ననగరముపై హక్కులు వదులుకొనవలెనని చెప్పుటకు నాయకత్రయ సంఘమునకు లేని అధికారము తమిళ కాంగ్రెసుకు ఉండజాలదు. కనుక ఆంధ్ర కాంగ్రెసు సంఘము మధుర తీర్మానమునకు విశేష ప్రాధాన్యమివ్వక కేవలము సత్వర రాష్ట్రనిర్మాణమే ప్రధానాంశముగ నెంచి తన వైఖరిని విశదము చేయవలసియున్నది.

పారిభాషిక పదజాలం

భాషాసభ నిర్ణయము

న్యూఢిల్లీ, అక్టోబరు 29: భారతదేశమునందలి ముఖ్య భాషలవారికి సమ్మతమగు రాజ్యాంగ, న్యాయ, పరిపాలనా సంబంధమైన పారిభాషిక పదజాలమును సృష్టింప నేడు రాజ్యాంగ పరిషదధ్యక్షుని చే సమావేశ పరుపబడిన భాషాసభవారు తీర్మానించిరని పరిషత్ కార్యాలయ ప్రకటన యొకటి తెలుపుచున్నది. తాను అవలంబింపవలసిన సిద్ధాంతములను సభవారు స్థూలముగా నిర్వచించిరి. భాషాంతరీకరణలో ప్రవీణులైనవారి ఉపసంఘము సూచించు పదములను పరిశీలించుటకు సభవారు ఉపసంఘముగా యేర్పడుటకు నిశ్చయించిరి. భాషాంతరీకరణ సంఘము వారు సూచించిన పదములు తగినట్లు మార్చబడువరకు సభవారు [illegible] ఉపసంఘముగా సమావేశమయ్యెదరు.

1951 నాటికి ఆహార స్వయంసమృద్ధి

వివిధరాష్ట్రాలలో కృషి జయప్రదంగా సాగుతున్నదని దౌలత్ రాంగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 31: "అన్ని రాష్ట్రములలో అధికాహారోత్పత్తి కృషి జయప్రదంగా కొనసాగుచున్నట్లు వార్తలు వచ్చినవి. కనుక 1951 ఆఖరులోగా స్వయంసమృద్ధి చేకూరగలదని ప్రభుత్వంవారు నమ్ముచున్నారు." అని ఇండియా ప్రభుత్వ ఆహారశాఖామంత్రి జయరాందాస్ దౌలత్ రాం నిన్న సాయంకాలం కొచిన్ నుండి రాగానే తెలిపిరి. మదరాసు మంత్రి గా॥ రోష్ విక్టోరియా, తదితర ఆహారశాఖ ఉద్యోగులు వారికి విమానాశ్రయంవద్ద స్వాగతమొసంగిరి.

వారు మధ్యాహ్నంటుకోదు అతిథిగృహమున బసచేసి, మదరాసు పరిస్థితులగూర్చి మంత్రిగారితోను ఉద్యోగులతోను చర్చించి గిండీలో [illegible] విందులో పాల్గొని, రాత్రి విమానంలో ఢిల్లీకి పోయిరి.

దౌలత్ రాంగారు ఈ ప్రాంతాల వానలు యెట్లున్నవనియడుగ మంత్రి రోష్ విక్టోరియా గారు, ఆంధ్రదేశమున వరదల నష్టముగూర్చి తెల్పుచు [illegible] రాలేదని చెప్పినట్లుంది.

పరిస్థితులు చర్చించితిమి గాని ఎట్టి నిర్ణయం చేయలేదని సభానంతరము రోష్ విక్టోరియా గారు తెలిపిరి. ధాన్య సేకరణ పద్ధతులు, లెవీవసూలుచేయుట రాష్ట్ర ప్రభుత్వముల నిర్ణయమునకు విడిచిపెట్టబడినవని, ఆహారశాఖ కార్యదర్శి విలేఖరులకు తెలిపిరి.

చక్కెర కొరత

గా॥ దౌలత్ రామ్ గారు చక్కెర కొరత గూర్చి విలేఖరులతో చర్చించుచు, 1947 లో కేషనింగు పెట్టి అందరికి చక్కెర సప్లయిచేయుటవల్ల, చక్కెర అలవాటయి ప్రజలలో వాడుక ఎక్కువయిందనియు, 1948 లో ధర తగ్గటమూడ యిందుకు కారణమై కొరత యేర్పడినదనియు, అందరికి పూర్తిగ యివ్వ సరకు చాలదనియు చెప్పిరి. వ్యాపారస్థులు దాచుకు నేందుకు వీలులేకుండాను వారికి నష్టంరాకుండాను ధర నిర్ణయింపబడినదనియూ చెప్పిరి. వచ్చే యేడు 12 లక్షల టన్నులు దేశమంతా ఫాక్టరీలలో తయారుచేయించగలవనియు, రెండు నెలలలో అన్ని ఫాక్టరీలు పూర్తి కోటా తయారుచేయగలవనియు, నేటి కొరత అట్టే రోజులుండదనియు తెలిపిరి.

సం॥ రాష్ట్రములలో గోధుమల ధర పెరిగి, చెరకు పొలాలు గోధుమల పొలాలుగా మారుచున్నందున చెరకు ధర పెరుగుటచే, చక్కెర ధర కూడ ప్రభుత్వం వారు 0-15-0 నుండి పెంచి 1-4-9 గ నిర్ణయింపవలసి వచ్చిందని దౌలత్రాం గారు తెలిపిరి.

ఆహారమంత్రి దౌలత్ రాం

వెంబనాడ్ వ్యవసాయ కేంద్ర సందర్శనం

కొట్టాయం, అక్టోబరు 30: వెంబనాడ్ సరస్సు ప్రాంతమంతా, ఎప్పుడూ 5 మొదలు 8 అడుగులలోతు నీటిలో మునిగి వుంటుంది. ఈ జలమయ ప్రదేశాన్ని ఒక విచిత్రపద్ధతిని సాగుచేస్తున్నారు. యే సంవత్సరానికా సంవత్సరం మట్టితోనూ చెత్తా చెదారంతోనూ చెలియలకట్టలూ, గట్లూ నిర్మించి వీటిమధ్యనుంచి, అవసరానికిమించిన నీటిని ఇంజన్లతో తోడిపోస్తూ వుంటారు. మిగతా నీటిలో నారుపోసి సాగుచేస్తూఉంటారు. విచిత్రమైన ఇలాంటి పద్ధతిని సాగుచేయటం లోకంలో మరెక్కడా లేదు.

ఈవ్యవసాయ కేంద్రాన్ని సందర్శించేటందుకు భారతప్రభుత్వ వ్యవసాయ మంత్రి, జయరాందాస్ దౌలత్ రామ్ నిన్నరాత్రి యిక్కడికి వచ్చారు. వారి వెంట ఇక్కడి వారియర్, టి. ఏ. అబ్దుల్లా, మిస్ అనీమాస్కరీన్ గార్లు కూడా వున్నారు. వీరంతా మోటారుబోట్లలో ఎక్కి యీ క్షేత్రమంతా పర్యటించి చూచారు. ఈ కార్యక్రమాన్నంతా చూసి జయరామదాస్ దౌలత్ రాంచాలాముచ్చట పడ్డారు.

"తిరువాన్కూర్-కొచ్చిన్ సంయుక్త ప్రభుత్వం ఈ కార్యక్రమాన్నంతా ఫలింతీయించినే [illegible] వారంతా చూచి ఈపద్ధతులను అవలంబించటానికి వీలుగావుంటుందని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివిధ వివరాలు తనకు యిప్పించవలసిందని కోరారు.

విద్యుచ్ఛక్తి పెరుగుదల

నూటికి 12 వంతులు వృద్ధి

నిరుటికంటే ఈయేడు ఇండియాలో విద్యుచ్ఛక్తి 12.3% ఎక్కువ ఉత్పత్తి అయినట్లు కేంద్ర విద్యుచ్ఛక్తి సంఘంవారు ప్రకటించిన లెక్కలవల్ల వ్యక్తమవుతున్నది.

1947 లో ఇది 100 కి 3 వంతులు కూడా పెరిగిన జాడలేదు. ఈ యేడు ఇంతగా పెరుగుదల కనపడిందంటే దానికి కారణాలు విద్యుచ్ఛక్తి కార్యాగారాలలో ఎక్కువగంటలు పనిజరగడం, యంత్రాలు మంచిస్థితిలో వుండడమే కారణాలని వీరు పేర్కొన్నారు.

1948 నాటికి ఇండియాలో విద్యుత్ కేంద్రాలు ఎంత విద్యుచ్ఛక్తి తయారు చేసింది. ఈ సంఘంవారు లెక్కకట్టి అది 1.4 మిలియన్ల కిలోవాట్లని వారు తేల్చారు.

ఇందులో మామూలుగా అంతా కలిసి వాడే దానికన్నా పరిశ్రమలు రెట్టింపు వాడుకున్నాయని, ఇళ్ళ కని వాడింది 11% అని, దుకాణాల్లోగాని, వంటకు పెట్టుకుగాని 6.8% అని దున్నటానికి 7.9% అని, నీటిపారుదలకు సదుపాయాలకు 3.3% అని, పబ్లిక్ వాటర్ వర్క్సుకి 4.7% అని వీరు లెక్కలు తేల్చారు.

మొత్తం విద్యుచ్ఛక్తి అమ్మకాలలో నీటిపారుదలకో సమని ఏ రాష్ట్రాలు ఎక్కువ వాడుకున్నాయని శాతాలలో లెక్కకట్టగా యు. పి. మద్రాసులు అటువంటి రాష్ట్రాలుగా తేలాయి. యు. పి. యు. పి. 15% దాకా వాడుకుంది. మద్రాసు వాడకం 11%.

కేంద్రప్రభుత్వశాఖలపునర్నిర్మాణం: గోపాలస్వామి అయ్యంగార్ పథకం

న్యూఢిల్లీ, అక్టోబరు 30: కేంద్రప్రభుత్వ కార్యాలయాల పునర్నిర్మాణమునకు సంబంధించి; రైల్వేశాఖమంత్రి గోపాలస్వామి అయ్యంగారు తయారు చేసిన పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ పథకాన్ని తయారుచేయటానికి గత సంవత్సరారంభంలో గోపాలస్వామి అయ్యంగారిని కేంద్రప్రభుత్వం నియమించింది.

వివిధ ప్రభుత్వశాఖలమధ్య అనుసంధానాన్ని పరస్పర సహకారం బాగా నెలకొనేటట్లు చేయడమే గోపాలస్వామి అయ్యంగారి పథకంయొక్క ప్రధానోద్దేశ్యం.

ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో యిప్పుడున్న లోపాలను తొలగించి పరిపాలనలో అన్ని ఘట్టాలలోనూ అభివృద్ధికరమైన మార్పులు తెచ్చుటకు గోపాలస్వామిఅయ్యంగారి పథకంలో కొన్ని ముఖ్యసూచనలు చేయబడినవి. ఈ సూచనలప్రకారం కేంద్రప్రభుత్వ సెక్రటేరియట్ ను 21 మంత్రిత్వ శాఖలకింద విభజించబడునని (యిప్పుడు 17 మంత్రిత్వ శాఖలుమాత్రమే ఉన్నవి) 37 సెక్రటరియేట్లు అందులో 28 డిపార్టుమెంట్లు, 8 కేంద్రప్రభుత్వ పరిపాలనా కార్యాలయాలు, ఒక మంత్రివర్గ కార్యాలయము ఉండునని తెలుస్తున్నది.

ఈ పథకంలో పేర్కొనబడిన మంత్రిశాఖలు;

హోం; విదేశాంగవ్యవహారాలు; రక్షణ; ఆర్థిక వ్యవహారాలు, వ్యవసాయము; ఆహారము, గనులు, విద్యుచ్ఛక్తి పర్క్సు; సరఫరా; వాణిజ్యం; ఆరోగ్యము, విద్య, న్యాయపాలన, సంస్థానాలు, కాందిశీక పునరావాసం, రైల్వే రవాణా; తంతి తపాలా; బ్రాడ్ కాస్టింగ్ సమాచారము; కార్మికశాఖలు ఈ 21 మంత్రిత్వ శాఖలు 28 డిపార్టుమెంట్లను కలిగి ఉంటాయి, ఒక్కొక్క డిపార్టుమెంటుకు అధిపతిగా ఒక్కొక్క కార్యదర్శి ఉంటాడు. తన శాఖ పరిపాలనకు పూర్తిగా యీ కార్యదర్శే బాధ్యత గలిగిఉంటాడు.

ఈ పథకంలో మరొక విశేషమేమంటే ఆర్థిక వ్యవహారాలకు సాంఘిక వ్యవహారాలకు సంబంధించిన మంత్రిత్వ శాఖలను సంఘటితపరుస్తూ నాల్గు బ్యూరోలక్రింద యేర్పాటు చేయడం. ఒక్కొక్క బ్యూరోకు, సమష్టిగా ఒక ఆర్థిక సలహా సంఘం ఒక కేంద్ర పరిపాలనా కార్యాలయము ఉంటాయి. సహజసంపద వ్యవసాయశాఖల బ్యూరో, వ్యవసాయము, ఆహారము, గనులు, విద్యుచ్ఛక్తి, వర్క్సు మంత్రిత్వశాఖల పరిపాలనా కార్యకలాపాలను చూస్తూంటుంది. అలాగే, వాణిజ్య పారిశ్రామికశాఖల బ్యూరో పరిశ్రమ, సరఫరా, వాణిజ్యశాఖల కార్యకలపాలను చూస్తూంటుంది. రవాణా రాకపోకల బ్యూరో, రైల్వే, రవాణా, రాకపోకల కార్యకలాపాలనుచూస్తూంటుంది. కార్మిక, సంఘ వ్యవహారాల బ్యూరో ఆరోగ్యము, విద్య, బ్రాడ్ కాస్టింగు సమాచారశాఖల వ్యవహారాలను చూస్తూంటుంది.

కాందిశీక పునరావాసము, సంస్థానం శాశ్వతంగా ఉండేవి కావు. బహుశః కొద్ది నెలల్లోనే అంతరించవచ్చు.

వివిధ మంత్రుల మధ్య సహకారాన్ని నెలకొల్పడానికిగాను, నాల్గు స్థాయీ సంఘాలు నెలకొల్పబడునవి. ఒకటి రక్షణ వ్యవహారాలను రెండవది ఆర్థిక వ్యవహారాలను, మూడవది పరిపాలనా వ్యవస్థను, నాల్గవది పార్లమెంటరీ, న్యాయవిచారణ వ్యవహారాలను సంబంధించి పని చేస్తుంటవి.

మంత్రులలో మూడురకాలవారు క్రింద విభజించబడుదురు. మంత్రి, సహాయమంత్రి, ఉపమంత్రి."

గోపాలస్వామి అయ్యంగారి పథకము బాగా వున్నదని, వివిధవర్గాలవారు అనుకొంటున్నారు.

శాన్ ఫ్రాన్సిస్కోలో భారత ప్రధాని కార్యక్రమం

ఐదేళ్ళలో విశాల మహారాష్ట్ర స్థాపన

గాడ్గిల్ విశ్వాసం

గ్వాలియర్, అక్టోబరు 31: "మనకు మంచి భవిష్యత్తున్నది, ఆసే గట్టి నమ్మకంతో భారతీయులు ఇప్పుడు ముఖ్యంగా పనిచేయవలసివుంది. ఇందులో హృదయదౌర్బల్యానికి ఎంతమాత్రం తావు వుండరాదు." అని భారత నిర్మాణశాఖామంత్రి గాడ్గిల్ నేడిచ్చట అన్నారు.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న కష్టాలనుంచి బయటపడాలన్నా, దేశం బాగా పుంజుకొని సౌభాగ్యవంతం కావాలన్నా, యిది ఒక్కటే మార్గమనికూడా ఆయన చెప్పారు.

ఇవ్వాళ ఇచ్చట జరిగిన బృహన్మహారాష్ట్రపరిషత్సమావేశానికి అగ్రస్థానం వహించిన సందర్భంలో ఆయన ఈ మాటలు చెప్పారు. రాజకీయమైన, ఆర్థికమైన, సామాజికమైన బహు సమస్యలు ఇప్పుడు దేశాన్ని యెదుర్కొంటున్నప్పటికి, వీటి అన్నింటికంటే దేశాన్ని పట్టి పల్లారుస్తున్న సమస్య ప్రజల్లో ఆత్మవిశ్వాసం అంతరించిపోవడమని, తమ అదృష్టములో తమ నమ్మకంలేకపోవడం అని, వివరిస్తూ, ఈ విధమైన మానసికదౌర్బల్యం నశిస్తేనేగాని దేశం బాగుపడదని ఆయన అన్నారు.

బృహన్మహారాష్ట్ర నిర్మాణాన్నిగూర్చి మాట్లాడుతూ ఐక్యమహారాష్ట్రాన్ని యేర్పాటుచేయడం అవసరమే అయినా, ప్రస్తుతం దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను మనస్సులో వుంచుకొని, 5 ఏండ్లదాకా ఆ విషయాన్నిగూర్చి ఎవ్వరూ, ఎటువంటి ప్రస్తాపన చేయరాదని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్ని సమ్మతించింది. నెమ్మదిగా అటువంటి రాష్ట్రాలన్నీ ఏర్పడతాయి. ఒకరాష్ట్రాన్ని నిర్మించడం అంటే తెల్లవారేటప్పటికి జరిగేపనికాదు. అందుకు అనువైనకాలంకూడా రావాలి. అందువల్ల ఐక్యమహారాష్ట్రం ఏర్పడుతుందన్న నమ్మకం నాకు గట్టిగావుంది. కాని ఈ మహారాష్ట్రానికి బొంబాయి రాజధానిగా వుండాలని కొందరు వాదిస్తున్నారు. నేనుమాత్రం అటువంటి పట్టుదలగల వాణ్ణి గాదు. ఇందువల్ల కొందరిమనస్సు కష్టం కల్గితే కల్గవచ్చును.

ఈ పరిషత్తును మధ్యభారత్ రాజప్రముఖ్ ప్రారంభించారు. జస్టిస్ జి. కే. షిండే ఆహ్వానసంఘాధ్యక్షులుగా, సభాధ్యక్షులకు స్వాగతంచెప్పారు. శ్రీ మావ్లంకర్, ఎం. ఎస్. అనీ, కే. సంతానంగార్లు సందేశాలు పంపారు.

శాన్ ఫ్రాన్సిస్కో, అక్టోబరు 30: పండిట్ నెహ్రూ ఇవ్వాళ్ల శాన్ ఫ్రాన్సిస్కో నగరాన్ని చేరుకుంటున్నారు.

ఈ నగరం పసిఫిక్ మహాసముద్ర తీరంలోవుంది. ఇచ్చటకు నెహ్రూను తీసుకువస్తున్న విమానం అమెరికా పశ్చిమభాగంలోవున్న పచ్చనిపొలాలమీదుగ పచ్చికబయళ్ళమీదుగా, పరివృత్తంగా వున్న కొండలమీదగా ఎగురుతూ వస్తోంది.

ఈ ప్రయాణాన్ని పండిట్ నెహ్రూ అమెరికా రక్షణశాఖా కార్యదర్శి లూయీ జాన్సన్ విమానంలో సాగిస్తున్నారు.

సల్ఫర్ స్ప్రింగ్సులో లూయీజాన్సన్ ఆతిథ్యాన్ని స్వీకరించిన అనంతరం నెహ్రూ ఈ ప్రయాణానికి సన్నద్ధమైనారు. పశ్చిమ వర్జీనియా పర్వతాల్లో వున్న విశ్రాంతిభవనంలో ఆయన నెహ్రూకు విందుచేశారు.

నెహ్రూకు ఇంకా శాన్ ఫ్రాన్సిస్కోలో దిగకముందే, ఇచ్చటి పత్రికలు ఆయనకు తమస్వాగతాన్ని సమర్పించాయి. ప్రతిపత్రిక ఈ అవసరాన్ని పురస్కరించుకొని ప్రత్యేకసంచికలు తీసింది. ఒక్కొక్క సంచికకు తొంభైయేసి పేజీలు.

నెహ్రూ ఇచ్చటకు వస్తున్న కారణం ఈ నగరంరాగల్గినట్లుగావుంది అని శాన్ ఫ్రాన్సిస్కో క్రానికల్ అనే పత్రిక వ్రాసింది.

మహాత్మాగాంధీ అనంతరం నాయకత్వానికి ఆయన వారసుడుగా, నవభారత భాగ్యవిధాతగా నెహ్రూ యుద్ధానంతర ప్రపంచంలో ఒక విశిష్టస్థానాన్ని ఆక్రమించుకోగల్గారనికూడా ఈ పత్రిక వ్రాసింది. ఇప్పుడు అమెరికాలో ఈ పర్యటనంలో ఆయన యీ ప్రపంచంలో ఇంకా యింతకన్నా బ్రహ్మాండమైన పాత్రను నిర్వహించగలడని బుజువు అయినదని కూడా యీ పత్రిక అన్నది.

శాన్ ఫ్రాన్సిస్కో ఎగ్జామినర్ అనే పత్రిక కాలిఫోర్నియాలో ఆయన కార్యక్రమాన్ని ప్రాముఖ్యంగా ప్రకటిస్తూ భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన నిర్వహించిన పాత్రను సోపపత్తికంగా వివరించింది. వీటికి తోడుగా ఒక భారతీయ ప్రముఖుడు వ్రాసిన వ్యాసాన్ని కూడా ఒక దాన్ని ప్రకటించింది. శాన్ ఫ్రాన్సిస్కోలో నివసిస్తున్న భారతీయులు ఉడుతాభక్తిగా భారత స్వాతంత్ర్య సమరానికి చేకూర్చిన ప్రోద్బలాన్నిగూర్చి ఆయన ఈ వ్యాసంలో వివరించారు.

శాన్ ఫ్రాన్సిస్కోలో నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికి హామిల్టన్ విమానాశ్రయంవద్ద హాజరయ్యే వ్యక్తుల్లో కాలిఫోర్నియా గవర్నర్ కూడా వున్నారు.

శాన్ ఫ్రాన్సిస్కోలో నివసిస్తున్న భారతీయులు భారత స్వాతంత్ర్య సమరానికి మంచి దోహదం చేకూర్చారు. నెహ్రూను సన్మానించే సందర్భంలో వీరికి ఉచిత ప్రాతినిధ్యం లభించింది.

నెహ్రూకు స్వాగతం చెప్పడానికి ఏర్పడ్డ ఆహ్వానసంఘంలో శాన్ ఫ్రాన్సిస్కో మేయరు, కల్నల్ హీన్ ప్రభృతి ప్రఖ్యాతులు కూడా వున్నారు.

విమానాశ్రయంలో పండిట్ నెహ్రూ వచ్చినప్పుడు సైనిక గౌరవాభివందనం సమర్పించడానికిగాను కొంతమంది సైనికులను ఎంచారు. నెహ్రూ ఆగమనాన్ని సూచిస్తూ అమెరికన్ సైన్యం తాలూకు వాద్యగాండ్రు అమెరికా, ఇండియా జాతీయగీతాలను వాయిస్తారు.

ఇక్కడ వగూడా నెహ్రూ కార్యక్రమం నిర్విరామమైందిగానే వుంది.

రేపు ఆయన కాలిఫోర్నియా విశ్వవిద్యాలయాన్ని దర్శిస్తారు, ఈ సందర్భంలో ఆయనకు విశ్వవిద్యాలయాధ్యక్షుడు రాబర్ట్ స్ప్రౌల్ స్వాగతం ఇస్తారు. అనంతరం ఆయన స్ప్రౌల్ దంపతులతో విందు కుడుస్తారు.

రేపు మధ్యాహ్నం స్థానిక భారతీయులు నెహ్రూను, ఆయన అనుచర బృందాన్ని సన్మానిస్తారు.

సాయంత్రం ఫ్రాన్సిస్ డ్రేయల్ చేసే విందులో నెహ్రూ పాల్గొంటారు. ఈయన ఫ్రిస్కో స్టాస్టే నాయకుడు.

మంగళవారం ఉదయం అంతా సుందరదృశ్యాలను, ప్రఖ్యాత ప్రదేశాలను చూడడంతో గడిచిపోతుంది. ఫ్రిస్కో అఖాతి తీరం అతి సుందరమైనది ప్రసిద్ధి. ఈ సందర్భంలో నెహ్రూ ఈ తీరాన్ని కారులో చుట్టివస్తారు.

మధ్యాహ్నం శాన్ ఫ్రాన్సిస్కో వాణిజ్యసంఘంవారు, ప్రపంచ వాణిజ్యసంఘం కలిసిఇచ్చే ఆతిథ్యాన్ని నెహ్రూ స్వీకరిస్తారు.

ఈ సందర్భంలో నెహ్రూ ఇండో-అమెరికన్ వర్తక సంబంధాలనుగూర్చి ఒక ప్రముఖ ప్రకటన చేయవచ్చునని భావిస్తున్నారు.

అనంతరం పౌరసన్మానం జరుగుతుంది. ఆ తరువాత ఫ్రిస్కో పత్రికా విలేఖరులు ఆయనను సన్మానిస్తారు.

బుధవారంనాడు ఉదయాన్నే నెహ్రూ ఫ్రిస్కోనుంచే వాన్కూవర్ కు బయలుదేరుతారు. అచ్చట బ్రిటిష్ కొలంబియాలోని భారతీయులను కలుసుకొని, ఆ మర్నాడు తిరిగి న్యూయార్కుకు వస్తూ వస్తూ మాడిసన్ లో ఆగి, విస్కాన్సిన్ విశ్వవిద్యాలయాన్ని దర్శిస్తారు.

బందరులో భీభత్స స్థితి

(1 వ పేజీ తరువాయి)

లు పడిపోయి, తీగలు తెగి, నగర విద్యుచ్ఛక్తి లేక 27వ తేదీ సాయంత్రం నుంచి చీకటి కోణంగా కనపడింది. బెజవాడనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా సరిగ్గా రాకపోవడంవల్ల పట్టణంలో పంపులకు నీరు అందక, జనానికి నానా ఇబ్బందీ అయింది.

ఇప్పుడు నగరంలో తిరిగి విద్యుద్దీపాలువెలగాలి అంటే బందరు పురపాలక సంఘం 25 వేలరూపాయలు ఖర్చుపెట్టవలసివుంటుందని అంచనా వేస్తున్నారు. ఈతుపాను దెబ్బవల్ల బందరుకుకల్గిననష్టం లక్షల్లో వుంటుందిగాని తక్కువ ఎంత మాత్రం వుండదని తెలుస్తున్నది. కాని ఈ నష్టం ఇంత అని చెప్పడం తేలికగాకనపడలేదు. పట్టణంలో పడిపోనిఇల్లు, దెబ్బతిననికొంప అంటూలేవు. మాకు ఇంత నష్టంవచ్చిందంటే, మాకు ఇంతనష్టం వచ్చింది, అని చెప్పుకోని సంసారంలేదు.

జిల్లాకలెక్టరు శ్రీ జె. పేరి నిన్నటి రోజున తుపాను గాలి ఇంకా వస్తూండగానే పట్టణంలో ఎవరికి ఎంతనష్టం వచ్చింది విచారిస్తూ తిరిగారు. మధ్యాహ్నం మళ్ళీ బయలుదేరి రివిన్యూ డిపార్టుమెంటు ఉద్యోగులు, మున్సిపాలిటీ ఉద్యోగులూ వెంటరాగా తుపాను బాధితులకు సహాయంచేసే ప్రయత్నంలో ఆయన నిమగ్నులైనారు.

నిరాశ్రయులైనవారికి గవర్నమెంటు కార్యాలయాల్లోను స్కూళ్ళలోను ఆశ్రయాలు కల్పించారు. తినుబండారాలు సప్లై చేశారు. ఒకలారీనిండా బియ్యాన్ని తెచ్చి, నిరాశ్రయులందరికి పంచిపెట్టారు.

జిల్లాజడ్జిగారి భార్య శ్రీమతి సయ్యద్ ఇమాముద్దీన్ సతమ గృహంలో చాలామంది నిరాశ్రయులకు ఆశ్రయమిచ్చి, ఇంకా చాలామంది [illegible] రులకు మార్గదర్శకురాలై, తుపాను [illegible] తులలో చాలామందికి నిలువనీడ, తినటా[illegible] లభించే సావకాశం కల్పించింది.

కొంచెం పల్లంగావున్న ప్రదేశాల్లో ఇళ్ళు కట్టుకున్నవారు ముందుగానే ఇళ్ళు వదలి సురక్షితప్రదేశాలకు చేరుకున్నారు. బందరు పోలీసులైనులన్నీ కొంచెం పల్లం ప్రదేశాల్లోనే వున్నాయి. వారు తుపాను చిహ్నాలు కనపడగానే వాటిని ఖాళీచేసి బయటపడ్డారు.

ఇవ్వాళ్ళ ప్రొద్దున్నవరకు బందరు ఇతర ప్రపంచంతో సర్వమైన సంబంధాలు త్రెంచుకొన్నది లాగానేవుంది. రైళ్ళు లేవు. బస్సులు లేవు. ఇవ్వాళ్ళ ప్రొద్దున్నుంచి బస్సులను నడిపించాలని ప్రయత్నం మొదలుపెట్టారు.

ఇవ్వాళ్ళ ఉదయం సూర్యుడు బాగ కనుపించాడు. దానితో ప్రజల మనఃకలక తేరినట్లు కనుపించాయి.

ఢిల్లీలో నెహ్రూ స్వాగతం ఏర్పాట్లు

ప్రత్యేక సంఘ నియామ[కం]

న్యూఢిల్లీ, అక్టో 30: ప్రధాని [illegible] తన అమెరికా యాత్రను జయప్రదంగా ముగించుకొని రాగానే అఖండ[illegible] ఇవ్వడానికి ఢిల్లీపౌరప్రముఖులు ని[illegible]చారు. గతరాత్రి కొంతమంది పెద్దలు [illegible] వేశమై స్వాగతసన్నాహాలు చేయ[illegible] 15మందితో ప్రత్యేక సంఘాన్ని నె[illegible]చారు.

నౌకాదళాధిపతి

మదరాసు, అక్టోబరు 31: [illegible] నౌకాదళాధిపతి పారీగారు నిన్న [illegible]కాలం విమానంలో మదరాసు విమానాశ్రయంవద్ద, లెఫ్. కమ ఎన్. పి. నాయరు, మేజరు రు[illegible] సి. ఆర్. రెడ్డి, మున్నగు ఉద్యోగులు వారికి స్వాగతమొసంగిరి. రాత్రి గిండీలో గవర్నరు మందిరమున విందు జరిగెను. వారు మంగళవారంవరకు మదరాసులో నుందురు.

సోమవారం ఉదయం చెన్నపట్నంలో ఒకగంట విపరీతంగా వర్షం పడింది. పల్లపుప్రాంతాలు జలమయమై తాత్కాలికంగా కొద్దిసేపు రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. జలమయమై యున్న ట్రాంవే.

బర్మాకు ఇండియా సహాయం
ఎక్కువగా అవసరం

బొంబాయి, అక్టోబరు 29: ప్రస్తుతం తన పరిపాలనలో ఎక్కువగా ఖర్చులు తగ్గించివేసుకుంటున్న ఇండియా త్వరలో బర్మా సహాయం కోసం పంచులు సమ్మరించవలసి ఉంటుందని బర్మాలో ఈ మధ్య సంచరించివచ్చిన పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. కామన్వెల్తు బర్మాకు చేసే ఆర్థిక సహాయంలో ఇండియా ఎక్కువ వపాలు పంచుకోనవలసి వస్తుందని ఇతని అభిప్రాయము. ఈ విషయంలో రంగూన్ లో జరుగుతున్న కామన్వెల్తు ఆర్థిక సహాయ చర్చలు సంపూర్తి కావచ్చినవని తెలుస్తున్నది.

రంగూన్‌లో అనధికారంగా వేసిన అంచనాలను బట్టి బర్మాకు కోటి 80 లక్షల ఆర్థిక సహాయం కావాలని తేలింది. కాని నిజానికి ఇంతకంటె ఎక్కువ ద్రవ్యమే కావాలసి వస్తుందని తెలుస్తున్నది.

బర్మా ఈ సంవత్సర ప్రారంభంలో ఇంగ్లండును 26 కోట్ల రూపాయల ధనసహాయం కావాలని కోరింది. అయితే ఆసంప్రతింపులు విఫలమై పోయాయి.

ఇప్పుడు బర్మాపరిస్థితి బాగుపడినా; ధన సహాయంగా ఎక్కువగానే కావలసి వస్తుందని తెలుస్తున్నది.

ఇండియాకు బర్మాయోగక్షేమాల విషయంలో ఆత్రం కలగడం సహజము. భారతీయులు అనేకులు బర్మాలో ఉన్నారు. భారతప్రభుత్వానికి బర్మానించి ఇంకా 50 కోట్లదాకా వసూలు కావలసి ఉన్నది. ఈ కారణాలను బట్టి కూడా భారతదేశం బర్మాకు తోడ్పడటం అవసరము.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. & ఎస్. ఐ. రైల్వేలు
చేనేతగుడ్డకు తగ్గింపు రేట్లు

1949 నవంబరు 1 మొదలు 1950 మార్చి 31 వరకు, చేతితో ఒడకబడి చేతితో నేయబడినదను "ఖద్దరు"తో సహా చేనేతగుడ్డను రైలుమీద రవాణా చేయుటకు దిగువ తెల్పిన తగ్గింపురేట్లు ఛార్జి చేయబడును:

(ఎ) ప్యాసెంజరు లేదా పార్సెల్సు బండ్లమీద: పార్సెలు రేట్లలో సగము. జవాబుదారీ స్వంతదారుది.

(బి) గుడ్సు బండ్లమీద: 10-వ క్లాసు, రైలువారి జవాబుదారీమీద. 9-వ క్లాసు, స్వంతదారు జవాబుదారీమీద.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

మద్రాసు కార్పొరేషన్‌కు డివిజనల్ కౌన్సిలర్ల యొక్కయు, కర్మిసులను ప్రత్యేకంగా రిజర్వు చేయబడ్డ స్థానాలను పూర్తి చేయటానికి కౌన్సిలర్ల యొక్కయు, ఎన్నికకు సంబంధించిన రూల్సులోని 1 వ రూలు క్రింద, యింగుమూలమున తెలియపరచునది యేమనగా, చింతాద్రిపేట డివిజన్ లో (డివిజన్ నం. 30) జనరల్ స్థానాన్ని నింపటానికి ఒక డివిజనల్ కౌన్సిలరు యొక్క యెన్నిక 30-11-1949 తేదీ బుధవారం ఉ 7 గం. సా. 6 గం.ల మధ్య, పగలు 12 గం. లు మొదలు 1 గం. వరకు, ఒకగంట విరామంతో, నం. 2/41 అరుణాచలనాయకన్ వీధిలో నున్న కార్పొరేషన్ బాలుర స్కూలులో జరుగుతుంది. అచట యెన్నికదార్ల వోట్లు తీసుకోబడతవి.

మద్రాసు కార్పొరేషన్ రివిన్యూ ఆఫీసరుగారివద్ద నుండి నామినేషన్ పేపర్లు ఉచితంగా పొందవచ్చును. వాటిని కమీషనరుకు రిప్పన్ బిల్డింగ్సులో వారి ఆఫీసునందు 1949 నవంబరు 7, 8, తేదీల్లో ఉ. 11 గం. లు మొదలు మ. 1 గం. వరకున్ను సా. 3 గం. లు మొదలు సా. 5 గం. లు వరకున్ను దాఖలు చేయాలి. వాటిని కమీషనరుగారు 1949 నవంబరు 16, 17 వ తేదీల్లో ఉ. 11 గం. లకు రిప్పన్ బిల్డింగ్సులో వారి ఆఫీసువద్ద పరిశీలిస్తారు.

కమీషనరుగారు, రిప్పన్ బిల్డింగ్సులోని కౌన్సిల్ హాలునందు, 1949 సం॥ నవంబరు 30 వ తేదీ సా. 7 గం. లకు, వోట్లను లెక్కపెట్టడం ప్రారంభిస్తారు.

సి. నరసింహం.
కమీషనరు.

రిప్పన్ బిల్డింగ్సు, పార్కుటౌన్,
మద్రాసు. 23-9-49.

భారతదేశంలో విదేశీ పెట్టుబళ్లకు అవకాశం
అమెరికన్ వ్యాపార ప్రముఖుల సభలో ప్రధాని నెహ్రూ వివరణ

హాట్‌స్ప్రింగ్సు (వర్జీనియా), అక్టోబర్ 29: "భారత దేశం విదేశీయ పెట్టుబడులను సంతోషంగా ఆహ్వానించుతున్నది. అయితే ఈ పెట్టుబడులు మా దేశం పెంపొందించుకుంటున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిబంధకంగా వుండకూడదు. మా పారిశ్రామిక పురోభివృద్ధికీ, వ్యవసాయాభివృద్ధికి అమెరికా ప్రజలు సర్వవిధాలా తోడ్పడగలరని ఆశించుతున్నాం," అని ప్రధాని నెహ్రూ ఈ వేళ ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ప్రసంగించారు. ఈ సమావేశంలో అమెరికా అగ్రవర్గాలలోని వ్యాపార ప్రముఖులూ, ప్రభుత్వాధికారులూ బ్యాంకింగువర్గాలవారూ నూరు మందికి పైగా పాల్గొన్నారు.

కొంచెంసేపు ప్రసంగించి అనంతరం ఆ సభికులు వేసిన ప్రశ్నలకు, యేవిధమైన దాపరికమూ లేకుండా విస్పష్టంగా, సమాధానాలు చెప్పారు. ఇంకా సాంకేతికమైన ప్రత్యేక వివరాలనుగురించి సభికులు ప్రశ్నించినప్పుడు సర్ చింతామణిదేశ్‌ముఖ్, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయి గార్ల సహాయాన్ని కూడా తీసుకుని ప్రధాని నెహ్రూ నిర్దుష్టమైన వివరాలు అందజేశారు.

'మాకుగల ప్రప్రధాన సమస్య ఆహార సమస్య. దీన్ని పరిష్కరించివేయటానికి మేము సర్వవిధాలా ప్రయత్నించుతున్నాము. ఈ సమస్యను పరిష్కరించటానికి అమలు జరుపబడుతున్న కార్యక్రమాలలో ఒక అరడజను విద్యుత్కేంద్రాలను నిర్మించుతున్నాం. ఇందు వ్యావసాయికాభివృద్ధి జరగటానికే కాక, పారిశ్రామికాభివృద్ధికి కావలసిన మూలశక్తికూడా లభించుతుంది.

"దేశవిభజన కారణంగా దేశంలోని ప్రధానమైన వ్యావసాయిక ప్రాంతమంతా పాకిస్తాన్‌లోనికి పోయింది. అందుచేత నాదేశములోని ప్రజలకు తిండిపెట్టుకోవటానికి ఇప్పుడు క్రొత్తమార్గాలు అన్వేషించవలసివచ్చింది.

'స్వాతంత్ర్యలబ్ధి మాజాతి యొక్క ప్రధానాశయం. అయితే ఈస్వాతంత్ర్యాన్ని అన్ని రంగాలలోనూ మేమింకా సాధించుకోవలసి వుంది. భారత జాతి జీవితాన్ని ఆర్థికంగానూ, విజ్ఞానికంగానూ, యితరంగానూ సర్వతోముఖంగా పెంపొందించాలి గాని, ఒకదాని కొకటి పొంతన లేకుండా అభివృద్ధి కార్యక్రమం కొనసాగించే అభిప్రాయం మాకు లేదు. ఆసియా భారతదేశాలు వెనుకబడి వుండి యితర ప్రాంతాలు ఎంత ముందుకు పోయినా, ఆ ప్రేమ ప్రయోజనం వుండదు. పైగా దాని వల్ల ప్రపంచం మొత్తానికి చాలా దుష్ఫలితాలు కలుగుతవి. అందుచేత సర్వప్రాంతాలూ సమగ్రంగా అభివృద్ధి చెందటానికి తగిన సహకారం లభించి తీరాలని సూచ్చరించుకున్నాను.

'మా పారిశ్రామికాభివృద్ధికి అమెరికా తగిన సాంకేతిక విద్యా ప్రవీణుల సహాయాన్ని లక్ష్యం చేయవలసి వుంటుంది.

'భారతదేశం ప్రయివేటు పెట్టుబడులకు సౌకర్యాల వ్యాపారానికి మంచి ప్రోత్సాహ మిస్తున్నది. దీనికి మా దేశంలో మంచి సావకాశం కూడా వున్నది. మా దేశంలో ప్రస్తుతం నడుస్తున్న విమాన సర్వీసులన్నీ ప్రయివేటు కంపెనీలే నడుపుతున్నవి. ఇక్కడ ఇంగ్లండు భారత దేశాల మధ్య ...

దీన్ని భర్తీచేసుకోవటానికి ప్రయత్నించుతున్నాం. మేము దీర్ఘకాలిక సహాయాన్ని అపేక్షించటంలేదు. ఏమంటే అందువల్ల మా ప్రజలకు నష్టం కలుగుతుంది. వీలైనంత త్వరలో మా బాధ్యతలు మేము వహించుకోగల స్థితికి అభివృద్ధి చెందటానికి మేము ప్రయత్నించుతున్నాం, అన్నారు.

సమావేశానంతరం జరిగిన విందులో జాన్సన్ గారు నెహ్రూను ప్రపంచంలోని 7 గురు మహాపురుషులలోనూ ఒకరు అని సభికులకు పరిచయం చేశారు. ఇందుకు సమాధానంగా నెహ్రూ ఇక్కడ నేను అనుకున్న దానికంటె ఎన్నో ఉత్తమ విషయాలు చూచాను. భవిష్యత్తులో తిరిగి మరొక పర్యాయం అమెరికాకు రావాలనే వాంఛకలుగుతున్నది అన్నారు.

ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా అన్నారు. మా సహజ సంపదలన్నిటినీ అభివృద్ధికి తెచ్చుకోవలసివున్నది. ఐతే మా నూతన పరిశ్రమను మాకు కావలసినంతగా అభివృద్ధిచేసుకునే వసతులులేవు.

'మా విద్యావిధానాన్ని పెంపొందించుకోవలసివుంది. అవసరమైన శాఖలలో తగు ఉపాధ్యాయులను తయారుచేసుకోవటానికి విదేశాలకు పంపుకోవలసివున్నది. ఇక్కడికి మూడు సంవత్సరాల క్రితం కనీసం, 2,000 మంది విద్యార్థులన్నా విదేశాలలో చదువుతూ వుండేవారు. ఈ మూడు సంవత్సరాలనుంచీ యీ సంఖ్య క్రమేపీ తగ్గుతున్నది,

'అమెరికాకంటే, ఇంగ్లండుతో మాకు ఎక్కువ వ్యాపార సంబంధాలుండటానికి కారణం, మాకుగల డాలర్ ఇబ్బంది.

'యుద్ధంతో మా సరఫరా సౌకర్యాలన్నీ ఇంచుమించు శిథిలావస్థకు వచ్చినై. మాదేశంనుంచి మధ్యప్రాచ్యానికి తరలించుకుపోయిన సరఫరా యంత్రాంగమంతా తిరిగి మాదేశానికి రానేలేదు. కాని యీ రైలుమార్గాలన్నిటిని యెప్పటి స్థాయికి తెస్తున్నాం' అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానంగా సర్ చింతామణి దేశ్‌ముఖ్ ప్రపంచపరపతి సంఘం 340 మిలియన్ల డాలర్లు రుణాలిస్తే ఈ మొత్తంతో యీ రైల్వేల పునర్నిర్మాణానికే పోయవలసి వచ్చింది. ఇనంతో ఇంజన్లు వగైరా కొనటానికి పనికిపోయింది. ఇంకో అయిదారు మాసాల పాటు తెంపులు పనిచేశాగాని ఈ కార్యక్రమం పరిసమాప్తి కాదు' అన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు

మద్రాసు, అక్టోబరు 30: ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, వారి సతీమణి ...

పల్లెప్రాంతాల్లో పైరుకు నష్టం

(1-వ పేజీ తరువాయి)

చెట్లు పడిపోయి యినప కటకటాలు విరిగి క్రింద పడిపోయినవి.

శ్రీ భావనారాయణస్వామి వారి ఆలయపు రథమును వుంచు రేకులగూడు పూర్తిగా విచ్చిన్నమై రేకులు చెల్లాచెదరై పడిపోయినవి. పూర్లోని చెరువులు చుట్టుపట్ల కాలువలు నిండిపోయినవి.

అరటితోటలు పూర్తిగా ధ్వంసమయినవి. నారింజకాయలు నిమ్మకాయలు, పిందెలతోసహా రాలిపోయినవి. రోడ్లనిండా చింతకాయలు రాలినవి. కొన్ని పూరియిళ్ళకప్పులు ఎగిరిపోయినవి.

రైళ్లు, సర్వీసుబస్సులు యెక్కడివి అక్కడ ఆగిపోయినవి.

నిన్న రాత్రితో గాలివాన తగ్గినది. ప్రాణనష్టం, పశునష్టం, యేమి రిపోర్టు కాలేదు.

చీరాలలో గాలివాన

చీరాల, అక్టోబరు 28: ఈ పూరిలో మొన్న సాయంకాలము నుండి ఆకాశం మేఘావృతమై జల్లుపడ ఆరంభించి నిన్న మధ్యాహ్నంనుండి వర్షము జాస్తియై ఈదురుగాలి వీచినది. గత రాత్రి 10 గం నుండి వర్షము గాలి ఎక్కువైనవి. అని పంటలు దొరువులు, పల్లపు ప్రదేశములు జలమయమైనవి. నిన్న ఉదయం వాల్తేరు నుండి వచ్చు ప్యాసింజరు మధ్యాహ్నం 1 గం వచ్చినది. గత రాత్రినుండి నేడు సాయంకాలము 7 గం వరకు విజయవాడ నుండి ఒక్క రైలుకూడా రాలేదు. పొన్నూరు మోదుకూరు స్టేషన్లమధ్య రైల్వేలైనుమీద చెట్లుపడి మార్గ అవరోధము కలిగినదని ఇక్కడ చెప్పుకొనుచున్నారు. రైల్వే కంట్రోలు ఫోను చెడిపోయినది. స్థానిక తపాలాఫీసులో విచారించగా టెలిగ్రాఫ్ తీగెలు తెగుటచే మద్రాసుకు విజయవాడకు తంతిసమాచార రవాణాలు లేవని చెప్పినారు. చిలుకలూరిపేట, చీరాల మధ్య వరదవచ్చుటచే బస్సు రాకపోకలు నిలిచిపోయినవి.

రైలుస్టేషనులో మాష్టరు గారిని విచారించగా తను రైళ్ళ సమాచారము తెలియదని చెప్పినారు. చీరాలలో వర్ష పాతము సుమారు 4 అంగుళములు ఉండవచ్చునని అంచనా వేశారు. వేటాలలో తుపాను గాలికి కొన్ని గుడిసెలు కొట్టుకొని పోయెనని తెలియుచున్నది. చీరాలలో గరల్ స్కూలువద్ద ఒక పెద్దవృక్షము వేళ్ళతోసహా పెల్లగిలి కూలిపోయినది. ఆ ప్రక్కను స్కూలు కాంపౌండు గోడ, గేటు- స్కూలు పేరు సూచించు ఆర్చి విరిగిపోయినవి. ఈ వర్షము వల్ల మూలికి ప్రక్కమీద తాటికాయ పడినట్లు లోగా తుపానువల్ల దెబ్బతినిన వరిపైరు పాంతముగా చెడిపోవునని చెప్పుకొనుచున్నారు. గ్రామములో మరికొన్ని చోట్ల మరికొన్ని చెట్లు తుపాను గాలికి విరిగిపడి పోయినవి. కలిగిన నష్టము మొత్తం అప్పుడే నిర్ణయించుట కష్టము. నేటి మధ్యాహ్నంనుండి వర్షము నిలిచినది. రుపానుపోయిన సూచనలు కనబడుచున్నవి. (స్వ. వి.)

గుంటూరుజిల్లాలో 20 లక్షల నష్టం

తెనాలి, అక్టోబరు 29: గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఆలపాటి వెంకటరామయ్యగారు ఇట్లు వ్రాసిరి. తుపానువల్ల గుంగళ్ళదానిద పొందిన వెయ్యి యకరాల అరటి తోటలు, 4 వేల యకరాల పసుపుతోటలు 6 వేల యకరాల మాగాణిభూములలోని పైరు నష్టపడినవి. రైతులు ఈ సంవత్సరంలో విక్కిలి నష్టపడిరి. చేమూరు, రేపల్లె బాపట్ల తాలూకాల ...

రేపల్లెతాలూకాలో అపారనష్టం

రేపల్లె, అక్టోబరు 30: శ్రీ వెనిగళ్ళ సుబ్బయ్యగారిట్లు వ్రాసిరి. ఈనెల 27-న వీచిన గాలివానవలన కొన్ని వేల పూరిళ్లు పసువుల చావిళ్లు పడిపోయినవి. పసువులు కూడా కొన్ని మరణించినట్లు తెలియుచున్నది. సుమారు 20 అంగుళాల వర్షము కురిసినది. ఈ తాలూకా ప్రదేశము పల్లపు ప్రదేశమున్నూ సముద్రప్రాంతపు భూమియగుటచే పైర్లుకూడా చాలామునిగిపోయినవి. మొన్నకూడా కృష్ణవరదలు వల్ల కట్టతెగి భూములు మునిగి యింతవరకు తేలియుండకనే మరలముంపు రావటం పంటలకు విపరీతపునష్టం వాటిల్లినది. కాన ప్రభుత్వము వెంటనే నష్టపడిన ప్రాంతములను విచారించి నష్టమైనభూములకుగాని బీద ప్రజానీకానికిగాని తుపాను నిధి వసూలుచేయించియు భూములకు రిమిషన్ యిప్పించుటయు చేయవలెను.

పెదముక్తేవిలో పంటలకు విపరీతనష్టం

పెదముక్తేవి అక్టో. 29: మొన్న ఇదయము వర్షంతో ప్రారంభించి రాత్రి విపరీతమైగాలివాన ప్రళయంగావచ్చింది! నిన్న సాయంకాలమువరకు తగ్గలేదు. వెనుక 1922 సంవత్సరములో వచ్చిన ఉప్పెన గాలి తప్ప ఈ తుఫానులో ఇంత ప్రళయము రాలేదు. ఈ వూరిలో క్రొత్తగా కట్టిన ఒక డాబా, పెంకుటి భవంతులు కూలిపోయాయి. పూరిళ్లు అన్నీ పడిపోయాయి. పెంకులు ఎగిరిపోయాయి. ఇంట్లలోని వారికి గాయాలు తగిలాయి. చెరువులు, కాలువగట్లు తెగుటయే గాక పెద్దపెద్ద చెట్లు కూలిపోయాయి. వరి పొట్టమీదనున్నదున ఈ సంవత్సరము విపరీతమైన నష్టం ఉంటుందంటున్నారు.

బుడమేరులో 20 మంది కొట్టుకుపోవుట

విజయవాడ, అక్టోబరు 30: ఈ సాయంత్రం నిడమానూరు సమీపంలో ఒకచోట 50 మంది ఒకబోటులో ఏరుదాటుతూండగా బోటు మునిగి పోయిందనీ, 30 మంది రక్షింపబడ్డారనీ, మిగతావారు కొట్టుకుపోయారనీ తెలిసింది. ఏటివరద తగ్గుతున్నదనికూడా తెలిసింది.

స్థానిక సబ్‌కలెక్టరు ఎం. ఎస్. శ్రీనివాసన్, తాసిల్దారు కె. వెంకటేశ్వరరావు గార్లు నేడు పట్నంలో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలుసందర్శించి నిరాశ్రయులైన కార్మికులకు 6 బస్తాలు బియ్యం పంచిపెట్టారు. నూజవీడు రైల్వేస్టేషను సమీపంలో రైలుకట్టపై 24 శవాలు కనిపించినవని ఒకవార్త తెలిసింది.

తుపానువల్ల కృష్ణాజిల్లాలో గుడివాడ కైకలూరు చాల దెబ్బతిన్నట్లుకూడా తెలిసింది.

కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకటరావుగారు, మొసలికంటి తిరుమలరావు గారితో నేడిక్కడికి వచ్చారు. రేపువారు తుపానువలన దెబ్బతిన్న గుడివాడ, బెజవాడ, గన్నవరం, కైకలూరు తాలూకాలు సందర్శించారు.

తుపాను బాధితులకు ప్రభుత్వ సహాయం

(1-వ పేజీ తరువాయి)

అనధికార ప్రముఖులు ముందుకు వచ్చి బాధితులకు సహాయము చేసి సహాయము చేయు మందుకు ఎంతైనా సూనావసరము. వారికి ప్రభుత్వము తోడ్పాటు తెలుపుచున్నది. తుపానువలన బాధలకు లోనైన వారికి శ్రీ సీతారామశాస్త్రిగారు సానుభూతి తెలిపిరి.

సోమవారం మద్రాసులో ... మంది మద్రాసు, విజయవాడలలో ... తుపాను సౌకర్యాలు తిరిగి ఏర్పడినవి.

ఎన్నడూ ఎరుగని నష్టం
ప. కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, అక్టోబరు 29: పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం గారు ఇట్లు వ్రాసిరి: ఈనెల 27, 28 తేదీలలో తుపానువలన విపరీతమైన నష్టంకలిగి కృష్ణాజిల్లా రైతులు కష్టములపాలైరి. ఎక్కడజూచినా ఇండ్లు, పసువుల పాకలు పడిపోయి మనుష్యులు నిలువనీడలేక అల్లాడుచున్నారు. పసువులు మేతలేక 3, 4 దినములనుండి అల్లాడుచున్నవి. కోతకువచ్చినవరిపైరు, పడిపోయిన్నీ, పొట్టపగిలిపోయిన్నీ, విపరీతమైన నష్టం కలిగింది. పడిపోయిన వరిపైరు మీదనుంచి, కొన్ని ప్రాంతములలో అర్ధగజం వరకు, నీరు ప్రవహించుచున్నది. ఇదిగాక వర్జీనియాపుగాకు పైరున్నూ, పసుపు వగైరా మెట్టపైరులున్నూ విపరీతమైన నష్టమునకు గురియైనవి. పంటకువచ్చిన నల్లవరి ధ్వంసమైపోయింది. జొన్న, మిర్చి వగైరా యితర మెట్టపైరులు ఎన్నో నష్టమైపోయినవి. పంచదార చెరకు విరిగి పడిపోయింది. ఇందువల్ల కొన్ని లక్షలు నష్టమైపోయింది.

ఇది యిట్లుండగా బుడమేరు వరదలు వచ్చి చాలా గ్రామాలు నీటమునిగిపోయి వున్నవి. పసువులు కొట్టుకొనిపోయినవి. కొన్నిచోట్ల వరిపొలములపైగా 1½ గజం ఎత్తున నీరు ప్రవహించుచున్నది. యింత పెద్దవరద ఎన్నడూ రాలేదని కొందరు చెప్పుకొంటున్నారు.

చాలచోట్ల మనుష్యులు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి, పసువులనష్టం అంతులేదు. వరదలో మునిగిపోయియున్న గ్రామాలనుంచి యింతవరకు వార్తలులేవు.

ఈ విధంగా జిల్లా అంతా బీభత్సంగా యుంది ఇంతటినష్టం ఎన్నడూ వాటిల్లలేదని ప్రజలు వాపోవుచున్నారు. ఈ తుపాను బాధితులయిన ప్రజలకు ప్రభుత్వంవారు తగిన సహాయంజేసి కాపాడవలసిందిగా విన్నవించుచున్నాను. ప్రజానాయకులూ శ్రద్ధవహించి విరాళములు సేకరించి బీదప్రజలకు సహాయపడాలని కోరుచున్నాను.

అధికాహారోత్పత్తికై ప్రభుత్వం చేయుచున్న కృషికి అంతరాయం కల్గించి, ఈ తుపాను కొన్ని లక్షలకు మిగులుధాన్యం నష్టపరచింది. దీనివల్ల రాబోవు కాలంలో ప్రజలు కరువుకు గురికావలసి వస్తుంది. కనుక ప్రభుత్వం వెంటనే క్రొత్తపంటల ప్రోత్సాహంజేసి రైతులకుఅండగా వుండవలసిన అవుసరమెంతయో గలదు.

గుంటూరు తాలూకా నష్టం

గుంటూరు, అక్టోబరు 29: ఈ తాలూకా కాంగ్రెసు సహాయకార్యదర్శి అన్నె సూర్యనారాయణ గారిట్లువ్రాసిరి:

గుంటూరు తాలూకాలో ఈ నెల 26, 27, 28 తారీఖులలో తుపాను వీచుటవలన గ్రామాలన్నీ జలమయమై యిండ్లుకూలిపోవుట కొట్టుకొనిపోవుట జరిగినది. వరిపైరు, పొట్టమీదయుండుట వలన, గాలిదెబ్బకు పొట్టపగిలి సుంకరాలి అర్ధపంటమాత్రమే పండును. నారింజ, బత్తాయి, నిమ్మ, పనస, సపోటా, అరటి, మామిడి మొదలగు ఫలవృక్షములన్నియు కూకటివేళ్ళతో పెల్లగిలిపోయినవి.

పసుపు, బీడ్యకంద, పెండలముకంద మొదలగు పైరు అదానుపు మైన్యాన్ని యీదు పెల్లగిలి విరిగి నష్టపడిపోయినవి. సర్వే తోటలు, ... యున్న పెద్దపెద్ద వృక్షములన్నియు పడిపోయినవి. కొద్ది కొద్దిగాయున్న పశుగ్రాసం ముంపుచే కొట్టుకొని పోయినవి ...

గుడివాడలో ఇళ్ళు కూలి 20 మరణాలు

గుడివాడ, అక్టో. 31: ఇక్కడ 27 వ తేదీ సాయంత్రం 6 గంటలకు పెద్దవానతో తుపాను ప్రారంభమయింది మర్నాడు ప్రొద్దున 10 గంటలవరకూ యింత కలకు అధికమైనది. తాటాకు గుడిసెలు, పెంకుటి ఇళ్ళు వందలకొలదీ పూర్తిగా నష్టపడ్డవి డాబాలకుకూడా అక్కడక్కడ నష్టంకలిగింది ఈ మునిసిపాలిటీలోని పెదఎరుకపాడు, చినఎరుకపాడు, గుడ్మన్‌పేట, బిళ్ళపాడు, గంగాధరపురం జలమయమైపోయినవి. వేలకొలదీ కార్మిక, మత్స్య తరగతులవారు నిరాశ్రయులైనారు. రెండు రైసుమిల్లుల చిమ్నీలు పడిపోయాయి. అన్ని మిల్లులపై కప్పులు దెబ్బతిన్నవి. బియ్యం, వడ్లు, వేరుశనగ నిల్వలు చెడిపోయినవి. హరిజన పారిశ్రామిక పాఠశాల భవనం కూలిపోయింది. ప్రభుత్వ కార్యాలయ భవనాలన్నీ దెబ్బతిన్నవి. పసువులు చాలా చచ్చిపోయినవి.

మనుష్యులు దాదాపు 20 మంది చనిపోయినట్లు తెలిసింది. ఎలెక్ట్రిసిటీసప్లయి ఆగిపోయింది. బస్సులు, షెడ్లు నాశనం, ఎగిరిపోయినవి. నష్టంసుమారు 10 వేలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. విజయవాడ మచిలీపట్నాలకు టెలిగ్రాఫ్, టెలిఫోనుసంబంధము తెగిపోయింది.

రైల్వేస్టేషను, క్వార్టర్సు, ఇంజను రింగుషెడ్డు దెబ్బతిన్నవి. దీపాలు, అస్వస్థయిజా మెంటుబోర్డులు, ఓవరుబ్రిడ్జిపైనా, పాసెంజరుషెడ్డుపైనా గల ఆస్బెస్టాసు రేకులు ఎగిరిపోయినవి. రికార్డులు ధ్వంసమైనవి. మచిలీపట్నం, విజయవాడల వైపుగా రైలు కట్టకు కొన్నిచోట్ల గండ్లుపడ్డవి. వంతెనలు దెబ్బతిన్నవి. నిన్నటివరకూ పట్టాలపైన మోకాళ్లలోతు నీళ్లున్నవి. రైల్వే పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్టర్లు దెబ్బతిన్న ప్రాంతాలకుపోయి మరమ్మతులకు పూనుకొన్నారు. రైళ్ళన్నీ ఆగిపోయినవి. తపాలు రావడంలేదు. బోర్డు మిడిల్ హైస్కూళ్ల లోని పాకలు కొన్ని కూలిపోయినవి. ఇక్కడనుంచి మచిలీపట్నం, పామర్రు, ఉప్పులేరు పోయే రోడ్లపై చెట్లు పడి బస్సుల రాకపోకలు ఆగిపోయినవి.

నిన్నటివరకు బుడమేరులో వరద విపరీతముగ నున్నది. ఇందుపల్లి, తరిగొప్పుల, ఉప్పులూరు రైలుస్టేషన్లు వరద నీటి దీవులవలె నున్నవి. సుమారు 20 గ్రామాలు వరద ముంపుకు లోనైనవి. పైర్లు పూర్తిగా మునిగిపోయినవి. దోసపాడు కాలవకు విపరీతంగా గండ్లు పడినవి. ఈ ప్రవాహం వల్ల ఏలూరు పోయేరోడ్డు నీటిలో మునిగిపోయి బస్సులు నిలిచిపోయినవి. చంద్రాయణోడుకు కూడా గండ్లుపడ్డవి. నీటిలో చిక్కుపడిన గ్రామాలవారు గుడివాడ చేరుకున్నారు. పైరు సర్వీసు స్టేషను భవనంకూలి, ఒక ఇంజను బాగా దెబ్బతిన్నది. (స్వ. వి.)

బెజవాడ-విశాఖలైను
(ట్రంకు ఫోను)

విజయవాడ, అక్టోబరు 31: గన్నవరం, నూజివీడుల మధ్య రైల్వేలైను 5 చోట్ల గండిపడినదని, రైల్వే ఉద్యోగులుపోయి, మరమ్మత్తులకై తగు యేర్పాటులు చేయుచున్నారు. మూడురోజులలో సరాసరి రైళ్లు నడుపగలవనుకొనుచున్నారు. నిన్న సాయంకాలం ఢిల్లీ ఎక్స్‌ప్రెసు మామూలు మార్గంలో పోయింది.

చినపల్లిపూడి, చిలుకపూడి, సుద్దపల్లి, తాడేపల్లి, గుప్పడపూడి, ..., సుంకేసుల, ..., రామచంద్రపాలెము, ..., దుగ్గిరాల, ... మొదలగు 40 గ్రామాలలో పంటలు గ్రామములు ... నష్టపడినవి.

హైదరాబాద్ బడ్జెటులో రు16 లక్షల లోటువచ్చే సూచన

ఇండియా-పాకిస్తాను సరిహద్దు వివాద

స్వీడన్ సుప్రీంకోర్టు జడ్జి మధ్యవర్తిత్వం

ఢిల్లీ, అక్టోబరు 29: తూర్పు బెంగాలు పశ్చిమ బెంగాలు మధ్యనున్న సరిహద్దు వివాదములను తూర్పు బెంగాలుకు -స్సాంయు మధ్యనున్న సరిహద్దు వివాదములను కొన్ని ఏర్పడినవి. ఇదివరకు ఇండియా పాకిస్తానుల విభజనచేసిన రాడ్‌క్లిఫ్ కమిటీయొక్క నిర్ణయమును అన్వయించుటలో అభిప్రాయభేదములు కలిగినందున ఆ వివాదములు ఏర్పడినవి. ఈ సరిహద్దు వివాదములను పరిష్కరించుకొనుటకై మధ్యవర్తుల మండలి నొకదానిని ఏర్పాటుచేయవలెనని ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు పాకిస్తాను ప్రభుత్వ ప్రతినిధులు ఢిల్లీలో 1948 సం॥ డిసెంబరులో సమావేశమైనప్పుడు అంగీకరించిరి. ఒక ఒప్పందము ననుసరించి సరిహద్దు వివాదములను పరిష్కరించుటకై స్వీడను సుప్రీంకోర్టు న్యాయమూర్తియగు లార్డు జస్టిస్ ఆల్గాట్ బాగ్గీగారు యీ మధ్యవర్తిత్వమండలికి అధ్యక్షులుగా నిర్ణయింపబడిరి. వీరుగాక, ఇండియా ప్రభుత్వముచే కోరుకొనబడిన మధ్యవర్తిగా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి విరమించిన చంద్రశేఖరయ్యరుగారును, పాకిస్తాను ప్రభుత్వముచే నామినేటు చేయబడిన తూర్పు బెంగాలు హైకోర్టు న్యాయమూర్తియగు షాబుద్దీను గారును యీ మధ్యవర్తిత్వమండలిలో సభ్యులు. ఈ మధ్యవర్తులమధ్య భిన్నాభిప్రాయము కలిగినయెడల, ఈ పరిష్కర్త మండలియొక్క అధ్యక్షుని నిర్ణయమే ప్రమాణముగా స్వీకరింపబడవలెను.

అధ్యక్షులైన స్వీడను సుప్రీంకోర్టు న్యాయమూర్తియగు ఆల్గాటుబాగ్గీగారు ఇదివరలో అంతర్జాతీయ న్యాయశాస్త్ర సంఘపు వైస్‌ప్రెసిడెంట్లలో నొకరైయుండిరి. బ్రిటను ఫిన్లాండుల మధ్య వివాదం వస్తే వీరె 1933-34 సం॥లో మధ్యవర్తిత్వము వహించి పనిచేసిరి.

సంస్థాన ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల కుత్వరలో నే స్థానం

మిలిటరీ గవర్నరుతో చర్చలకై నవంబరు 6 న హైద్రాబాదుకు వి. పి. మీనన్ రాక

చౌదురీస్థానే ఎం. కె. వెల్లోడీ నియామకం నిశ్చయమే

హైదరాబాదు, అక్టోబరు 29: భారత సంస్థానశాఖ రాజకీయ సలహాదారు వి. పి. మీనన్ గారు నవంబరు 6వ తేదీన హైదరాబాదుకు రానున్నారని యిచట తెలిసినది.

పరిపాలనకు సంబంధించిన అనేక విషయాలను, ముఖ్యంగా ఖజానా విలీనీకరణను గూర్చి మీనన్‌గారు మిలిటరీ గవర్నరుతోను, ప్రధాన పౌర పరిపాలనాధికారితోను చర్చిస్తారు. ఆయన ఒక వారం రోజుల పాటు సంస్థానంలో వుండి ఇక్కడి పరిస్థితులను బాగా పరిశీలించి, ఒక సమగ్ర నివేదికను సంస్థాన శాఖకు నివేదిస్తారు.

"ప్రజా ప్రతినిధులను" కూడా సంస్థాన మంత్రివర్గంలో నేర్పుకోవటం జరుగుతుందని సంస్థాన కాంగ్రెసు వర్గాలు వదంతులను సృష్టిస్తున్నారు, ఈ వదంతులను అధికార వర్గాలు ధ్రువపరచటం లేదు.

హైదరాబాదు పరిస్థితులను పరిశీలించి మీనన్ గారు ఢిల్లీకివెళ్ళి తన అభిప్రాయాలను నివేదించిన తర్వాతనే "ప్రజా ప్రతినిధుల" విషయమై ఒక నిర్ణయానికి రావటం జరగవచ్చును. గత ఫిబ్రవరిలో సర్దార్ పటేల్ హైదరాబాదు వచ్చి సంస్థాన కాంగ్రెస్‌లోని పోటీ వర్గాల మధ్య సామరస్యం కుదిర్చిన తర్వాత వ్యవహారాలెల్లా వున్నాయో పరిశీలించటానికి అర్హుడైన వ్యక్తి మీనన్‌గారేనని కూడ యిక్కడివర్గాలు భావిస్తున్నారు.

మేజర్ జనరల్ చౌధురీ స్థానే ఎమ్. కె. వెల్లోడీ రావటం నిశ్చయమని గ్రహించడమైనది. అయితే ఈమార్పు వి. పి. మీనన్ గారు ఇక్కడికి వచ్చిన తర్వాతగాని జరగదు.

ఢిల్లీ వెళ్ళిన సం. కాం. కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జి. యస్. మేల్కోట్ నాలుగు రోజుల తర్వాత నిన్న నే తిరిగి వచ్చారు. ఆయన సర్దార్ పటేల్‌ను, వి. పి. మీనన్, ఎమ్. కె. వెల్లోడీగార్లను కలుసుకొని సంభాషించారు.

సంస్థాన కాంగ్రెసు అధ్యక్ష పదవికి స్వామి రామానంద తీర్థనే ఎన్నుకోవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ కమ్యూనిస్టు పార్టీ జారీచేసినదని చెప్పబడిన కరపత్రాన్ని గురించి కూడా తాను సర్దార్ జీతో చర్చించానని డా॥ మేల్కోట్ అన్నారు.

అ. భా. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శ్రీ శంకరరావుదేవ్, కళా వెంకట్రావుగార్లను తాను కలుసుకొన్నాననీ, సంస్థాన కాంగ్రెసు కొన్ని విషయాలలో చేసిన నిర్ణయాలను గూర్చి తాను సంభాషించాననీ, గుల్బర్గాలో కాంగ్రెస్ ఎన్నికలను నిలిపివేస్తూ స్వామి రామానంద చేసిన నిర్ణయమును వారు సమర్థించారనీ, మహబూబ్ నగర్ ఎన్నిక తగాదాపై స్వామీజీ అభిప్రాయాన్ని కూడా సమర్థించారని డా॥ మేల్కోట్ చెప్పారు.

(కర్నాటక రాష్ట్రీయ కాంగ్రెసుకు, కేంద్ర సంస్థాన కాంగ్రెసుకు వచ్చిన ప్రతిష్టంభన కారణంగా గుల్బర్గ ఎన్నికలను సంస్థాన కార్యవర్గము నిలిపివేసిన సంగతి పాఠకులకు విదితమే.) (స్వ. వి.)

ఋణ పరిష్కారానికి దాదాపు కోటిరూపాయలు

"ఈ అర్థసంవత్సరపు బడ్జెట్‌ను వ్యవసాయబడ్జెట్ అనవచ్చును"

—ఖజానామంత్రి సి. వి. యస్ రావు

హైదరాబాద్, అక్టోబరు 29: హైదరాబాద్ ప్రభుత్వం ప్రకటించిన క్రొత్త బడ్జెట్ 1949 అక్టోబరు 1 నుండి అమలులోకి వచ్చి 1950 మార్చి 31 వరకు అమలులో వుంటుంది. ... [illegible]

ఖజానా మంత్రి సి. వి. యస్. రావుగారు ఇట్లా అన్నారు.

"ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న వ్యయమును దర్యాప్తు చేయటానికీ, వ్యయమును తగ్గించే మార్గములను సూచించటానికీ ఒక వ్యయకర్తన సంఘమును నియమించవలసి వుంటుంది. వ్యయము నానాటికి పెరుగుతున్నదేకాని తగ్గటంలేదు. గత 5 ఏళ్ళలోను చూస్తే, ఆదాయము నూటికి 65 వంతుల చొప్పున పెరుగుతున్నది; వ్యయము నూటికి 122 వంతుల చొప్పున పెరుగుతున్నది.

ఈ వ్యయకర్తన సంఘము పని మొదలు పెట్టడానికిముందు, ప్రభుత్వశాఖలు తమ వ్యయమును సింహావలోకనము చేసుకొని తగ్గించటానికిగల అవకాశములను గూర్చి నివేదికలను తయారుచెయ్యవలసివుంటుంది. వివిధశాఖలవారి నివేదికలను ఖజానాశాఖ అధికారిఒకరు సంధానపరచి వ్యయకర్తన సంఘమునకు సమర్పిస్తారు."

కొరతవచ్చే సూచనలు

1359వ ఫసలీలో ఆదాయము 32 కోట్ల 46 లక్షల 95 వేల రూ॥, వ్యయము 32 కోట్ల 62 లక్షల 22 వేల రూ॥ కొరత 15 లక్షల 27 వేలు. అయితే ఆరునెల్లకు ఆదాయము 16,46,84,000. వ్యయము 16 45,21,000. కనుక మిగులు తేలేది రూ॥ 1,63,000.

అదనపు పన్నులనుండి 21 లక్షలు

క్రొత్తబడ్జెట్‌లో సూచింపబడిన అదనపు పన్ను ఒక్కటే. మద్రాసురాష్ట్రంలోని స్టాంపుఖరీదులతో సమానంగా సంస్థానంలోని స్టాంపు ఖరీదులుకూడా పెంచబడినవి. దీనివలన వచ్చే అదనపు ఆదాయము 15 లక్షలు. తపాలా బిళ్ళలు పెంచబడినందున వచ్చే అదనపుఆదాయం 6 లక్షలు.

ఆదాయవ్యయాలు ఎందుకు పెరిగినవి?

ఆదాయం రూ. 22,45,95,000 వరకూ పెరగటానికి ఒకకారణ మేమిటంటే, సర్ఫ్-ఇ-ఖాస్, జాగీర్ ప్రాంతాలు దివానీ ప్రాంతాలలో విలీనం కావటం జరిగింది. మరొక కారణం ఎక్సైజు ఆదాయం బాగా వృద్ధి యగుట.

వ్యయం క్రిందటి సంవత్సరంకంటే [illegible] రూ॥ పెరిగింది. ఈ పెరుగుదల ఈ క్రింది విధంగా వున్నది.

	రూ.
ఋణపరిష్కారం	1,28,64,000
పరిపాలన	15,18,000
విద్య	[illegible]
వ్యవసాయం	[illegible]
మునిసిపాలిటీలు, ప్రజారోగ్యకార్యాలు	15,95,000
నీటిపారుదల	23,7[illegible]
కరువుభత్యం	40,00,000
సాదరు ఖర్చులు	1,55,31,000
(సాదరు ఖర్చులలో	1,20,00,000

రూ॥ జాగీరుదార్లకు చెల్లించవలసుండె).

ఈ పైసంఖ్యలన్నీ వ్యయంలో వచ్చిన పెరుగుదలను సూచిస్తున్నవి.

[illegible]

దీనిని వ్యవసాయ బడ్జెట్ అనవచ్చు

[illegible]

నిర్మాణ కార్యక్రమాలకు వ్యయం

నిర్మాణ కార్యక్రమాలకు 8,15,00,000 రూ॥లను పెట్టుబడిగా ప్రభుత్వం కేటాయించింది. ఇందులో,

నీటిపారుదల ప్రాజెక్టులకు 234 లక్షలు, గోదావరి లోయ స్కీముకు 124 లక్షలు, విమానాశ్రయాలకు 41 లక్షలు, నిజాం సాగర్ జలపాత విద్యుచ్ఛక్తి స్కీముకు 66 లక్షలు, రోడ్లు, భవనములకు 77 లక్షలు, పట్టణాలలో విద్యుచ్ఛక్తి స్థాపించుటకు 20 లక్షలు, హైద్రాబాదు, సికింద్రాబాదులలో టెలిఫోను సౌకర్యాల అభివృద్ధికి 40 లక్షలు, స్థానిక స్వపరిపాలన, నగరాభివృద్ధి బోర్డులకు 30 లక్షలు ఖర్చు చెయ్యబడుతుంది. ముస్ఖెడ్—ఆదిలాబాదు రైల్వే మార్గమును నిర్మించుటకు 92½ లక్షలపైగా ఖర్చు చెయ్యబడుతుంది.

పారిశ్రామిక పెట్టుబడులు

ప్రభుత్వం అనేక పరిశ్రమలను స్వాధీనం చేసుకుని 11½ కోట్లు పెట్టుబడి పెట్టింది. సింగరేణిబొగ్గు గనులను, సిర్పూర్ మిల్లులను, సిరిసిల్క్ ఫ్యాక్టరీని వగైరాలు కొన్నది. [illegible]

ప్రస్తుత ఆర్థిక పరిస్థితి

1358 ఫసలి అంతాన ప్రభుత్వము [illegible] 58,84,81,000 రూ॥ ఉన్నది. నిలవలో వున్న ప్రభుత్వ సంపద 52,78,00,000 రూ॥ వున్నది.

1358 ఫసలి అంతాన ప్రభుత్వపు ఆస్తులు, అప్పులు ఈ విధంగా ఉన్నవి.

ఆస్తులు-123 కోట్ల 15 లక్షల 84 వేలు. అప్పులు-77 కోట్లు, 39 లక్షల, 45 వేలు. [illegible]

డిసెంబరులో హైదరాబాదుకు గవర్నర్ జనరల్ రాక

సికింద్రాబాదు, అక్టోబరు 30: [illegible]

కాశ్మీర్‌లోని రాకపోక సౌకర్యాలు

భారతప్రభుత్వాధీనం చేయడానికి కమిటి

శ్రీనగర్, అక్టోబరు 28: ... [illegible] ... కాశ్మీర్ ప్రభుత్వము ఒకకమిటీని నియమించింది.

కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు సమావేశము

[illegible] ... శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించిరి.

కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశమును నవంబరు 8 తేదీన [illegible] (మైసూర్) లో జరుపవలెనని కవుప్పిలు వారు తీర్మానించిరి.

నాయకత్రయ నివేదికానుసారంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తమిళనాడు కాంగ్రెస్ ఏకగ్రీవామోదం

మధుర, అక్టోబరు 29: జయపూర్ కాంగ్రెసుచే నియమించబడిన నాయకత్రయ సంఘమువారి సలహాలకు లోబడి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమును నిర్మించుటకు తమిళనాడు కాంగ్రెసు సంఘము నేటి సాయంత్రం ఏకగ్రీవముగా అంగీకరించినది. అయితే ఆంధ్రులు మదరాసు నగ [illegible]

[illegible] మును బలపరచుచు వెంటనే సమైక్య తమిళరాష్ట్రము ఏర్పడవలెనని తీర్మానమును ఆమోదించవలెనని కోరిరి. ఆంధ్రులు గత 35 సంవత్సరములుగా రాష్ట్రముకొరకు తాపత్రయ పడుచున్నారు. ... [illegible]

[illegible] శ్రీ కామరాజ నాడార్ అనిరి.

తరువాత శ్రీ కామరాజ నాడార్ ఆంధ్రరాష్ట్ర నిర్మాణము సందర్భమున జె. వి. పి. నివేదికలోని సూచనలను గురించి జె. వి. పి. నివేదిక శిఫార్సులను కమ్యూనిస్టుగా తయారుచేసిన తీర్మానమును ఆమోదించవలసినదని కమిటీని కోరిరి.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం తీర్మానమును ప్రతిపాదించుచూ (తీర్మానము నిన్న ప్రకటించబడెను) కాంగ్రెసు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమును ... [illegible]

[illegible]

హైదరాబాద్ వార్తావళి:

సంస్థాన కార్మికుల సమ్మె నిర్ణయం: గాంధినిధికి రు. 13 లక్షలు వసూలు: ముస్లింలకు వనపర్తిరాజా హితవు

హైద్రాబాదు, అక్టోబరు 29: కార్మిక జనం కోర్కెలను ప్రభుత్వం తృప్తిపరచకపోతే మూడువారాల సమ్మెకు పూనుకొంటామని తెలుపుతు యజమానులకు డిసెంబరు 1 వ తేదీన నోటీసు నివ్వవలసినదిగా, హైద్రాబాదు మజ్దూర్ సంఘ కార్యవర్గము ఇటీవల సమావేశమై తన కనుబంధమై వున్న ట్రేడ్ యూనియన్లు అన్నిటికి ఆదేశించినది.

సోషలిస్టు ప్రాబల్యం గల మజ్దూర్ సంఘ కార్యవర్గం దీర్ఘతీర్మాన మొకటి చేస్తూ ఇట్లా సూచించినది. సంస్థానంలోని ఫ్యాక్టరీల స్థితిగతులను దర్యాప్తు చేయటానికీ, తొలగింపబడిన కార్మికులను తిరిగి చేర్చుకొంటూ పరిశ్రమలను విస్తృతం చేసేందుకు మార్గాలను సూచించటానికి, తక్షణమే ఒక కమిటీని ప్రభుత్వం నియమించాలి

చక్కెర నగర్‌లోని పంచదార ఫ్యాక్టరీ యజమానులకు, కార్మికులకు వచ్చిన తగాదాలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, అసలుజీతం, కరవుభత్యం, బోనసు, మొదలైన విషయాలలో కార్మికులు కోరే న్యాయమైన కోర్కెలు నెరవేరేటట్లు చూడాలని, కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

ఫ్యాక్టరీ యజమానులు అప్పటికీ నిర్లక్ష్యంచూపుతూనేవుంటే సమ్మె నోటీసు నివ్వవలెనని చక్కెర నగర్ మజ్దూర్ సభకు ఆదేశమివ్వబడినది.

హరిజనులకు వేరే నూతులు త్రవ్వరాదని నిర్ణయం

హైదరాబాదు ప్రభుత్వం లోగడజారీచేసిన హరిజనోద్ధరణ శాసనముననుసరించి హరిజనుల ఉపయోగానికి ప్రత్యేకంగా నూతులు త్రవ్వటం మానివేయాలని అధికారులు నిశ్చయించారు. ఇప్పుడు ప్రభుత్వం త్రవ్విస్తున్న నూతులను కులమత విచక్షణలేకుండా అందరూ ఉపయోగించుకో వచ్చును.

జయప్రకాశ్‌కు 2 లక్షల రూపాయలు బహూకరణ

సోషలిస్టు నాయకుడు జయప్రకాశ నారాయణ వచ్చేడిసెంబరు నెలలో ఇక్కడకు వస్తున్నారని తెలిసింది. ఆ సందర్భంలో ఆయనకు రెండులక్షల రూ॥ల పర్సును బహూకరించటానికి హైద్రా॥ సోషలిస్టు పార్టీ ఏర్పాట్లు చేస్తున్నది.

గాంధీనిధికి 13 లక్షల రూ॥ పైగా వసూలు

హైద్రాబాద్ గాంధీ స్మారకనిధి వారు స్వామీ రామానందతీర్థగారి అధ్యక్షతన సెప్టెంబరు నెలాంతము వరకు 7,67,457 రూ॥ల చందా వసూలుచేశారు.

సంస్థానంలోని పారిశ్రామికులు ఢిల్లీలోని గాంధీనిధి పారిశ్రామికశాఖవారికి సమర్పించిన చందా మొత్తం 5,44,600 రూ॥ ఉన్నది. అనగా సంస్థానంలో మొత్తం వసూలైన చందా 13,12,000 రూ॥లు.

ముస్లిములు తాము భారతీయులమని గుర్తించాలి

వనపర్తిరాజా ప్రకటన

"ముస్లిములు తాము ముస్లిములమని భావించటం మానివేసి భారతీయులై జేసేగాని వారికి రోజున సంస్థానంలో తావు లేదు." అని రాజా రామేశ్వరరావు (వనపర్తి) నేడు యు. ప్రె. విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

సంస్థానకాంగ్రెసునుగూర్చి సందేహాలను వెలిబుచ్చిన డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు.

"హైదరాబాదులో వచ్చిన పరిణామాన్ని ముస్లిములు సంతోషంతో సహించటం లేదు. అది సహజపరిణామమనీ కూడా వారు గుర్తించటం లేదు. ఈ మనస్తత్వమును వారు విసర్జించకపోతే, ఈ దేశంలో ఏ మూల ఏది జరిగినా వారు తప్పు పట్టుకోవటం జరుగుతుంది. డా॥ లతీఫ్ ఆయన అనుచరులు ఈమహో భ్రాంతిలోనే మునిగివున్నారు."

హైదరాబాదు భవిష్యత్తుపై మాట్లాడుతూ, సంస్థాన రాజ్యాంగపరిషత్తు ఒకటి ఏర్పడితే భాషాప్రయుక్త విభజన కవి తప్పక అంగీకరిస్తుందనీ, అటువంటప్పుడు ప్రజాప్రభుత్వం ఏర్పడాలనే ప్రస్తుత నినాదమునకు తావుండదని ఆయన అన్నారు. హైదరాబాదు ప్రజలు ప్రజాస్వామిక పరిపాలనకు అర్హులు కావటానికి కొంతకాలం పడుతుందనీ, జాగీర్లరద్దును హర్షించిన అనేక హాస్ద్లలో [illegible] ... ఆయన నొక్కి వక్కాణించారు.

తూర్పుపంజాబు కొత్తమంత్రుల ప్రమాణస్వీకారం

సిమ్లా, అక్టోబరు 29: తూర్పుపంజాబు ప్రధాని డా॥ గోపీచంద్ భార్గవగారు ఈ వేళ తమ మంత్రివర్గంలోకి నలుగురు క్రొత్తవారిని చేర్చుకున్నారు. ఈ క్రిందచెప్పిన సభ్యులు ఈవేళ ప్రభుత్వభవనంలో ప్రమాణస్వీకారం చేసిరి: తూర్పు పంజాబు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి డా॥ లెహనా సింగ్ సేథీ; గడచిన రెండుమంత్రివర్గాలలో పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేసిన సర్దార్ నగర్ సింగ్, సచార్ మంత్రివర్గంలో అభివృద్ధిశాఖా మంత్రిగా పనిచేసిన సర్దార్ గురుబచన్ సింగ్ బజ్వా. ఈ ముగ్గురితో కలిసి తూర్పు పంజాబు మంత్రివర్గసభ్యుల సంఖ్య 7 అయింది.

సాగిగోపీచంద్ భార్గవా, పృథ్వీసింగ్ ఆజాద్ గారలు అక్టోబరు 18వ తేదీన అధికారం స్వీకారంచేసిరి. గడచిన రెండు మంత్రివర్గాలలో సభ్యుల సంఖ్య 7 కాగా ఈ మంత్రివర్గంలో అయినే కొంచెం ఒక విశేషం. సభ్యులు ఏవిధంగా పంచేదీ రేపు ప్రకటిస్తారు. పూర్వ సంప్రదాయాన్ని అనుసరించి మంత్రివర్గంలో హిందువుల సంఖ్య సిక్కుల సంఖ్య సరిసమానంగా ఉంచబడింది. ఒక్కహరిజన ప్రతినిధికికూడా మంత్రివర్గంలో స్థానంఇవ్వబడింది. మంత్రివర్గంలో భార్గవాగారు, లెహనాసింగ్ సేథీ హిందువులు; పృథ్వీసింగ్ ఆజాద్ హరిజనుడు; చక్కిన ఇద్దరు సిక్కులు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం: షష్టిపూర్తి మహల్ శంకుస్థాపన

వాల్తేరు, అక్టోబరు 28:—ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగారు ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు:—

మద్రాసు గవర్నరు శ్రీమహారాజ భావనగర్ మహారాజుగారు డిసెంబరు 10 వ తేదీ ఉదయం [illegible] షష్టిపూర్తి మహల్ [illegible] శంకుస్థాపన చేస్తారు.

అంపాపురం, సూటివిడుల మధ్య చెరువులుతెగి 3 గ్రామాల ముంపు

విపరీతంగా ప్రాణనష్టం: విజయవాడ విద్యుచ్ఛక్తి అధికారుల పక్షపాతం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 30: తుపాను బీభత్సము యొక్క వివరాలు పూర్తిగా తెలియుటలేదు. పట్టణములో మునిసిపాలిటీ యెలెక్ట్రిక్ శాఖవారు నిన్న ఉదయం ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రమువారికి విద్యుచ్ఛక్తిని అందజేసిరి. రేడియో కేంద్రము మామూలుగానే నిన్నటి కార్యక్రమమును కొనసాగించిరి. గాంధినగరంలో తాలూకా ఆఫీసు యెదురుగా నూతనముగా యేర్పాటు చేయబడిన హోటల్లో బందరు వైశ్యయువకుడు కె. హనుమంతరావు స్నానాలగది గోడపడి చనిపోయెను. పురమంతటా ఇండ్లు ప్రహరీ గోడలు కొద్దిగానో గొప్పగానో పడిపోయినవి.

మునిసిపాలిటీవిద్యుచ్ఛక్తి శాఖవారు వారిష్టపడనిచ్చినవారికి దీపములనిచ్చుచున్నారు. ఊరంతా దీపములులేక మూడుదినముల నుండి అల్లాడుచుండగా బంగారుకొట్ల వీధికి నిన్నరాత్రికే యిచ్చిరి. ఈ దినము సినిమా హాలుకిచ్చేందుకు పనివారందరూ తాపత్రయపడుతున్నారు. ముఖ్యంగా అందరికీ కావలసిన టెలిఫోను ఎక్స్చేంజి ఈ సాయంత్రము నాలుగుగంటలకే ఇవ్వనే లేదు. మున్సిపలు ఎలెక్ట్రిక్కు ఇంజనీరింగు డిపార్టుమెంటువారి పక్షపాతమును బెజవాడపురవాసులుచాలాగర్హించుచున్నారు.

[మున్సి]పలు ఇంజనీరుగారిని ఈ విషయమై విలేఖరి అడుగగా మాకు సులువైన పనులకు విద్యుద్దీపముల నిస్తున్నామన్నారు. బెజవాడ మునిసిపలు కౌన్సిలర్లు ... టెలిఫోను Exchange కి విద్యుచ్ఛక్తి... అందుమూలమున ట్రంకు టెలిఫోనులు ఇవాళ మధ్యాహ్నం ... తాల్కాలికంగా ఏర్పాటుచేయబడ్డాయి. విద్యుచ్ఛక్తి ఇంజనీరుగారు యివ్వక పోవటం ... తాలూకు టెలిఫోను సౌకర్యము అల్లా బందరు పట్టణమునకు ప్రమాదం. బెజవాడ కంటెచాలా ... తెలుస్తున్నాది. నిన్నరాత్రినుండి బస్సులు బందరునుండి ఈ వూరికి వస్తున్నవి. బందరు టపాలు, న్యూసు పేపరు ప్యాకెట్టులు ఈ సాయంత్రము బస్సులో పంపబడినవి. గుడివాడ యేలూరురోడ్డుమీద త్రోవ్వ పాడునుండి ఆరుగొలను వరకు కొల్లేరు ప్రాంతం గ్రామాలన్నీ బుడమేటి వరదవల్ల మునిగిపోయినయి. కొన్ని కొన్ని లక్షలయెకరాల వరిపంట మునిగిపోయింది. అంపాపురం సూజిపేడు స్టేషనులమధ్య మూడు చెరువులు తెగినందువల్ల మూడు గ్రామాలు మునిగిపోయినవని 24 శవాలు సూజిపేడుదగ్గర రైల్వేలైను దగ్గర దొరికినవని తెలియుచున్నది. బెజవాడలో హైజాము రైలుకట్ట కవతల యున్న కంసాలిపేట, రాజరాజేశ్వరిపేట ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ ప్రాంతం నున్న ఇండ్లన్నీ బుడమేటి వరదలవల్ల మునిగిపోయినవి. బుడమేటి వరదనీరు ఈవాళే కొద్దిగా తగ్గుముఖం పట్టినది. బెజవాడ సబుకలెక్టరు యం. యస్. శ్రీనివాసనుగారు, తహసిల్దారు కాటూరు వెంకటేశ్వరరావుగారు ఆ పేటలలోని కార్మికులకు ముఖ్యాలం పాడులో హరిజనులకు 7 బస్తాల బియ్యం పంచిపెట్టారు.

బెజవాడ-బందరు లైనుపైన నిడమానూరు నుండి తరిగొప్పుల వరకు బుడమేటినీరు నాలుగడుగులు ప్రవహించుచున్నది. ఈ సాయంత్రంవరకు రైల్వే అధికారులు అతిచురుకుగా రైల్వే లైనును బాగుచేయాలని వేలకొలదిగా కూలీ సిద్ధంచేసి వుంచారు. వరదనీరు తగ్గిన 24 గంటలలో లైను బాగుచేసి రైళ్ళను నడిపెదమని చెప్పుచున్నారు.

వరద తగ్గుచున్నట్లు తాజావార్తలవల్ల తెలియుచున్నది. ఇక నష్టము వుండదని ఆశించవచ్చును.

సర్దార్ పటేల్ ప్రతిభా విశేషాలు

నాయకుల ప్రశంసలు

అక్టోబరు 31 న దేశం అంతటా సర్దార్ పటేల్ 74 వ జన్మదినోత్సవాలు జరుగుచున్నవి. ఈ సందర్భమును పురస్కరించుకొని కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పట్టాభిసీతారామయ్యగారు, రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు, ఇతర నాయకులు సర్దార్ పటేల్‌ను అభినందిస్తూ సందేశాలు పంపినారు.

రాష్ట్రపతి సందేశము

రాష్ట్రపతి డా॥ పట్టాభిసీతారామయ్యగారి సందేశమిట్లున్నది: "సర్దారుదృఢమైన ప్రతిజ్ఞ కలవాడగుటచేత తన మార్గము నందలి అటంకముల నన్నిటిని దాటి తన లక్ష్యమును సాధించుకొనగలుగుచున్నాడు. ఆయన ఎన్నడును మన్నింపడు, ఎన్నడును మరచిపోడు అని చెప్పుదురు. అరివేకులను ఆయన ఎన్నడు సహించడని కూడ చెప్పవచ్చును. దుర్మార్గులను ఆయన అంతకంటె సహింపడు. తనకు అభిమానపాత్రుడగు అనుచరుడు తాను గొప్పచేసి, నమ్మిన అనుచరుడు యేదైనా నేరము చేసినట్లు బుజువైన కనుగొనబడిన యెడల ఆయనచే పాతాళమునకు త్రొక్కివేయబడుట నిస్సంశయము. ఏదైనా ఒక విషయమును గూర్చి గుణించుటలో ఆయన ఎన్నడూ పొరబాటుచేయడు. అపజయ మనునది ఆయన ఎరుగడు. కారణము ఆయన పరిస్థితులను బాగుగా కనిపెట్టి యుండుటయే. వివేకమార్గము నెన్నడు ఆయనవిసర్జింపడు. ఈ కారణముచేతనే అందరు ఆయన సలహాకై ఎగబడుచున్నారు. ఆయన సలహా అమూల్యమైనదని భావించుచున్నారు. ఆయన సలహా ఆచరణీయమైనదిగానుండును, వాస్తవిక పరిస్థితులకు తగినదిగానుండును. కురుక్షేత్రములో అర్జునునివలె ఆయన సంశయ విషాదముల కెన్నడును గురికాడు, యుధిష్ఠిరునివలె ఆయన యుద్ధములో అచంచలముగా నుండును. గదతో తీవ్రముగా ప్రహరించుటలో భీమసేనునివలె నుండును. మంత్రాగములో నకుల సహదేవులవలె బుద్ధికుశలత ప్రదర్శించును. పని ఆయనకు విసుకు కలిగించదు. వార్ధక్యము వల్ల ఆయన సంకల్పబలము, ఆత్మశక్తి క్షీణించదు."

డా॥ రాజేంద్రప్రసాద్‌గారు సందేశమంపుచు స్వల్పకాలములో సంస్థానముల ఏకీకరణను సర్దారుపటేలు నిర్వర్తించిన అద్భుత కార్యమని చెప్పుచున్నారు. సర్దారుపటేలు నిరుపమానమగు దేశభక్తి, ఉత్తమ రాజనీతి, ఒక కార్యక్రమమును నిర్ణయించుకొని దానిని ఆచరణలో నందు ధార్ఢ్యము మున్నగు సుగుణములవల్ల స్వల్పకాలములో రక్తపాతము లేకుండా సంస్థానముల ఏకీకరణము సాధ్యమయ్యెననుచున్నారు. నిష్కపటముగాను, కటువిరిచినట్లుగాను ఆయన మాట్లాడినప్పటికి ఆయన నవనీత సమానమైన హృదయము, దయాభావము ఆలని సన్నిహితవర్తులకు మాత్రమే తెలియుననుచున్నారు. సర్దార్ పటేలు కాఠిన్యము వజ్రసమానమైనప్పటికి ఆయన అన్నగారు ఎట్టి మృదుత్వము ప్రేమ చూపునో లేదా చూపవలెనో అంత ప్రేమ, మృదుత్వము చూపువారనుచున్నారు.

శ్రీ మున్షీగారు సర్దార్ పటేలువాస్తవిక పరిజ్ఞానమును కొనియాడుచున్నారు. సర్దార్ పటేలు ఆపత్కాలమున రాజకీయ రంగముపైకెక్కిన కర్ణకుడని, కర్షకుని కుండవలసిన ఓర్పు మున్నగు సుగుణములాయనకు కలవని చెప్పుచున్నాడు.

శ్రీ గాడ్గిల్, మంగళదాస్ పక్వాసా, శ్రీ జి. వి. మావలంకర్ గారలుగూడ సర్దార్ పటేలు గుణగణములను ప్రస్తుతించుచు సందేశములు పంపియున్నారు.

నోబెల్‌బహుమతిధనం శాంతి కేంద్రానికే

లార్డ్ బాయిడ్ ఆర్ నిశ్చయం

లండన్, అక్టోబర్ 29: లార్డ్ బాయిడ్ ఆర్ ఇక్కడ జాతీయ శాంతి సమావేశంలో మాట్లాడుతూ 'తనకు వచ్చిన నోబెలు బహుమానంలో చాలా భాగం లండనులో శాంతి కేంద్రాన్ని స్థాపించటానికి వినియోగించ దలచుకొన్నా'మని అన్నారు.

లార్డ్ బాయిడ్ ఆర్ ఇంకా ఇలాగ అన్నారు. "శాంతి సంఘాలలో ప్రజలందరినీ సంఘటిత పరచాలి. ఒకే కంఠంతో మాట్లాడినప్పుడు ఈ సంఘాలకు దేశీయ ప్రభుత్వాల మీద, ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థల మీదను తగిన ప్రభావం ఏర్పడుతుంది. అందుచేత లండనులోని మిగిలిన శాంతి సంఘాలన్నిటికీ కేంద్రంగా 'సేనీజాతీయశాంతికేంద్రం' ఏర్పరుస్తున్నాను."

ఈ ప్రపంచంలో ఇంకా మిగిలిన శాంతి సంస్థలకు కూడా ధన సహాయం చెయ్య దలిచానని ఆయన చెప్పారు. జాతీయ శాంతి కేంద్రం అప్పుడే భవనం ఒకటి సంపాదించాలని చూస్తున్నది.

గనుల ఖనిజములు: కేంద్రప్రభుత్వాధికారం

ఢిల్లీ, అక్టోబరు 29: గనులను ఖనిజములను కంట్రోలు చేయుటకు 1948 సం॥ ఆక్టు అనేది ఒకటి గత సంవత్సరం ఇండియా పార్లమెంటుచే శాసింపబడెను. ఈ చట్టము 25-10-49 తేదీనుండి అమలులోనికి వచ్చినది. ఈ చట్టము అన్ని రాష్ట్రములకున్నూ కేంద్రప్రభుత్వ పరిపాలిత ప్రాంతములకును, గనుల వ్యవహారశాఖ విషయములో కేంద్రప్రభుత్వ[...]మునకు సమ్మతించిన సంస్థానములకు[...] ఆక్టు వర్తించును. దేశములో ఎవ[...] గనులు త్రవ్వకొనుచున్న యెడల అట్టి వారికి అందు నిమిత్తమై యివ్వబడిన కవులు పత్రములను, క్రొత్తగా గనులను త్రవ్వకొనగోరువారికి ఇవ్వబడే లైసెన్సులను కేంద్రప్రభుత్వమే జారీచేయుచుండును. ఈ ఖనిజముల విషయములో రాష్ట్రప్రభుత్వమునకు కంట్రోలు అధికారం ఇకముందు నుండియు ఉండదు. కొన్ని చిల్లర ఖనిజముల విషయములో మాత్రం రాష్ట్ర ప్రభుత్వములకు అధికారముండును.

ఈ ఆక్టులోని 5 సెం ప్రకారముగా తయారుచేయబడిన మార్పు కూడా ప్రకటింపబడెను. ఏ షరతుల ప్రకారముగా అమలులోనున్న కవుళ్లు తిరిగి వ్రాసికొనవలయునో క్రొత్త సర్టిఫికెట్లు లైసెన్సులు యివ్వబడవలెనో యీ రూల్సునందు వివరింపబడెను. భారతీయులు కానట్టివారికి అనగా యూరోపియనులు వగైరా విదేశీయులు ఇక్కడ గనులు త్రవ్వుటకు లైసెన్సులు యివ్వబడవనే నిషేధం యీ రూల్సులో లేదు. అట్టి విదేశీ పెట్టుబళ్ళను కంట్రోలు చేయుటకు ఉత్తరోత్తర శాసనము చేయబడగలదు అని రూల్సులో కలదు.

భారతదేశపు ఎగుమతి వ్యాపారం

బొంబాయి, అక్టోబరు 29: 1949సం॥ సెప్టెంబరు మాసములో జరిగిన భారతదేశ విదేశీ రవాణా వ్యాపారపు లెక్కలను పరిశీలించినట్లైతే ఎగుమతుల కిమ్మతుకు మించిన దిగుమతుల కిమ్మతు కన్పించుచున్నది. ఈ విదేశీవ్యాపారము నష్టవ్యాపారముగను, ప్రతికూల వ్యాపారముగాను ఉన్నది. మొత్తముమీద 1949-50 సం॥ పూర్తియైన పిమ్మట భారత దేశమునకు విదేశీ రవాణా వ్యాపారం చాలా ప్రతికూలంగానే లెక్క తేలగలదు. 1947-48 సం॥లో భారతదేశం విభజనపైన పిమ్మట ఎగుమతులకు మించిన దిగుమతుల మూలముగా రూ 37½ కోట్లు భారతదేశానికి తరుగుబడినైనది.

గత సంవత్సరం మన దిగుమతులు రూ. 518 కోట్లు. గత సంవత్సర మన ఎగుమతులు కిమ్మతు రూ 422 కోట్ల 82 లక్షలు.

ఇండోచైనా సమస్యపై నెహ్రూ మధ్యవర్తిత్వం

ఫ్రాన్సు అర్థించే సూచన: ఫ్రెంచి పత్రికల ప్రకటనలు

పారిస్, అక్టోబరు 29: ఫ్రాన్సులోగత మంత్రివర్గంలో రక్షణమంత్రిగా ఉన్న సోషలిస్టు నాయకుడు పాల్‌రమాడియర్ పండితనెహ్రూను ఇండోచైనాలో మధ్యవర్తిత్వం నెరపవలసినదని అభ్యర్థించగలరని ఈవేళ రెండు ఫ్రెంచివామపక్ష పత్రికలు వ్రాశాయి. రమాడియర్ అంతర్జాతీయ కార్మికసమావేశానికి న్యూఢిల్లీ వెళ్లినపుడు పండితనెహ్రూను కలుసుకుని ఈ విషయం ముచ్చటించగలరని తెలుస్తున్నది.

ఫ్రాన్సు విదేశశాఖామంత్రివర్గం ఈ విషయం తనకేమీ తెలియదని అన్నది. కాని ఫ్రాన్సు కార్మిక మంత్రివర్గం రమాడియర్ డిసెంబరు 27వ తేదీనజరిగే అంతర్జాతీయ కార్మికసభలో పాల్గొనగలరనే వార్తనిజమేనని గ్రుమపరిచింది.

ఫ్రాన్సువిదేశాంగమంత్రి జీన్ లెటూర్నో పాల్‌ముస్ అనే ఫ్రెంచి విదేశాంగ నిపుణునితో కూడా సంప్రతించారనికూడ తెలుస్తున్నది.

పాల్‌ముస్ విదేశరాజకీయ, కళాశాలాధ్యక్షుడు. ఈ కళాశాలలో విదేశాలలో పనిచేసే గవర్నర్లకు విదేశపరిపాలనలో శిక్షణ ఇస్తారు.

ఇదేగాక ఈయన ఇండోచైనా వ్యవహారాల్లో ఫ్రెంచి ప్రభుత్వానికి సలహాలిస్తూంటారు. ఈయన ఇండోచైనాలో త్వరలో శాంతి ఏర్పడాలని అభిప్రాయపడుతున్నారట.

లొమాండ్ అనే పత్రిక ఈ విషయంలో వ్రాస్తూ ఇండోచైనా వ్యవహారాలు ఎక్కువగా బ్రిటను అమెరికాలు చైనాకమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించడంమీద ఆధారపడి ఉంటాయని అన్నది.

గ్రీసులోని ఆంగ్లసేనలు తరలింపు

లండను, అక్టోబరు 29: గ్రీసులో మిగిలివున్న ఆంగ్లసేనలను తరలించడం జరుగుతుందని విదేశాంగమంత్రి బెవిను రేపు సోమవారంనాడు ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రకటించగలరని తెలుస్తున్నది.

ఈ నిశ్చయంవల్ల గ్రీసులో ఉండిపోయిన 3 వేల సైనికులను తరలించగలరని తెలుస్తున్నది. అయితే ఏథెన్సులో ఉన్న బ్రిటిషువారి శిక్షణకేంద్రం మాత్రం తరలించబడదని తెలుస్తున్నది.

ఈ మధ్య గ్రీసు ప్రభుత్వం విప్లవకారులను బాగా అణచివేయడంవల్ల ఆంగ్లసేనలు గ్రీసులో ఉంచవలసిన అవసరం లేకపోయిందని తెలుస్తున్నది.

విమాన ప్రమాదంలో ఇద్దరి మరణం

అంబాలా, అక్టోబరు 30: విహారాభ్యాసం చేస్తున్న ఒక స్పిట్ ఫైర్ విమానం నిన్న మహారాన్ పూర్‌వద్ద కూలిపోయినందున, పైలట్, పైలట్ ఆఫీసరు సి. కె. మాంకర్ ఇద్దరు మరణించారు. ప్రమాద హేతువును దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిటన్‌కు నగిషీ వస్తువుల ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 29: ఇండియాలోని ఎగుమతి వ్యాపార కంట్రోలు శాఖవారు కోటా సర్టిఫికెట్లు ఇచ్చినట్లయితే ఇండియానుండి బ్రిటను నగిషీ పనిగల ఇత్తడి, కొయ్య, దంతం వస్తువులను దిగుమతి చేసుకొనదాని? దిగుమతి లైసెన్సులు జారీ చేయగలదని తెలుపబడినట్లు భారత ప్రభుత్వ వాణిజ్య శాఖవారు నేడు ప్రకటన చేశారు. ఈసంవత్సరాంతమువరకు బ్రిటను ఈ వస్తువులను దిగుమతి చేసుకొంటుందట.

ఈ ప్రకటన జరిగిన వారం రోజులలోగా ఎగుమతులు జరపగోరేవారు తమకు సమీపంలో ఉండే ఎగుమతి కంట్రోలు ఆఫీసరుకు వ్రాసి అవసరమైన సర్టిఫికెట్లు పొందగలరు.

పాకిస్తాన్‌లోని సిక్కు గురు ద్వారాలు

పాటియాలా, అక్టోబరు 29: పాకిస్తాన్ లోని సిక్కు గురుద్వారములను సాటికి చెందిన ఆస్తులను తమ పర్యవేక్షణకిందకు తెచ్చుకోడానికి భారత ప్రభుత్వము తూర్పు పంజాబు ప్రభుత్వమూ ప్రయత్నించవలెనని, దీనిని అంతర్జాతీయ సమస్యగా పరిగణించాలని చెబుతూ పంథిక్ దర్బార్ కార్యవర్గం ఈవేళ ఒక తీర్మానం చేసింది.

అంతర్జాతీయ నేసమావేశానికి ఇట్టి ఏర్పాటు చాలా అవసరమని వారా తీర్మానంలో తెలియజేసెను.

పాకిస్తానులోని ఆలయములపై ఇంకా ... హైందవులు ... ముస్లిం ఆలయములపై పాకిస్తాను హైందవులకు ... కొరకు ... సూచించెను.

తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు 10 వేల ఎకరాల వరిపైరు ముంపు

మదరాసు, అక్టోబరు 31: ఇటీవల తుపానువలన విశాఖ, తూ. గోదావరి, ప. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో సంభవించిన నష్టములుగురించి ఇంతవరకు అందినభోగట్టామ ప్రభుత్వప్రతినిధి విలేఖరులకు తెలిపిరి.

వారికి అందిన సమాచారమునుబట్టి గుంటూరుజిల్లాలో 28 తేదీన 8.37 అంగుళముల వానకురిసినది. గుంటూరు పట్టణములో కొన్ని ఇళ్ళు కూలిపోయినవి. నల్లచెరువు నిండి తూర్పునగండిపడినది. రైళ్ళరాకపోకలు తెనాలి, గుంటూరులమధ్యపునరుద్ధరించబడెను. కాని విజయవాడ మంగళగిరి మధ్య ఆటంకము ఇంకనూ తొలగలేదు. ఉప్పలపాడు పోలీసు తెనాలి తాలూకా గ్రామములలో 5 వంతలయకరములు దెబ్బతిన్నవి.

కృష్ణాజిల్లా

కృష్ణాజిల్లాలో తుపాను 27 తేదీరాత్రి బలముగా తగిలెను. చాలపాకలు, పక్కాఇళ్లుకూడ కూలిపోయినవి. నగరము నీటితో మునిగిపోయినది. జిల్లా ఏరియా అంతటామూడు పంటల ఇళ్లు, కచ్చా ఇళ్లు దెబ్బతిన్నవి. ఆగిరు మునిగిపోయినట్లు తెలియుచున్నది. పంట అంతగా దెబ్బతిన్నట్లు కనిపించదు. కొంతి పసునష్టము వున్నది. విజయవాడలో 35 పాకలు చెడిపోయినవి. గుడివాడలో 5 వేల మంది నిరాశ్రయులు అయిరి. రోడ్లు, రైలు మార్గములలో గండ్లుపడుట మేగాక విజయవాడ తాలూకాలో ఏలూరు కాల్వకు గండ్లుపడినవి. పి. డబ్ల్యు. డి. వారు మరమ్మతు చేయుచున్నారు. తుపాను బాధితులకు స్థానికముగా భోజన ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఒక్క బుడమేరు తప్ప మిగతా ఏరుల వరద తగ్గుచున్నట్లు తాజావార్తలు తెలుపుచున్నవి.

పశ్చిమ గోదావరి జిల్లా: రవాణా మార్గములు బాగా దెబ్బతిన్నవి.

ఏలూరు పట్టణంలో రోడ్లను గ్నప్రమను ... నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా నిలచిపోయినవి. ఈ జిల్లానుంచి నష్ట వివరములు ఇంకను ప్రభుత్వమువారికి చేరలేదు. ప్రాణనష్టము జరిగినట్లు తెలుపబడలేదు.

ఇండ్లకప్పులు కూలుటవల్ల చెట్లు కూలుటవల్ల కొంత ... నష్టము జరిగినట్లు తెలియుచున్నది. ... దెబ్బతినెను ... కొరకు దెబ్బ తగిలినట్లు భయపడుతున్నారు.

తూర్పు గోదావరిజిల్లా

కాకినాడలో 12 దుమ్ముల వర్షము కురిసినది. కాకినాడలో సుమారు100పాకలు పడిపోయినవి. 27వ తేదీన నీటి విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయినది. కాని 28 వ తేదీకి మరమ్మతు చేసిరి. ఒకయువతివాడు గోడక్రింద పడుటవల్లనూ ఒక చిన్నపిల్ల గోతిలో పడుటవల్ల మరణించిరి. నష్టపడిన వారికి స్థానికంగా సహాయము ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని సామర్లకోట వెంకటకృష్ణరాయపురంమధ్యనడికి సామర్లకోట కాలవకి రెండుచోట్ల గట్లుపడ్డవి. చాలాగ్రామాలు వరదలవల్ల ఒక దానినుంచి మరొకటి వేరుచేయబడినవి. రైల్వేలైను చాలామారము కొట్టుకుపోయినది. వరిపంట సుమారు 10 వేల ఎకరాలలో మునిగిపోయినట్లు తెలుస్తుంది. ముంపు తగ్గిన తరువాతి గాని మొత్తపు నష్టాని అంచనావేయ సాధ్యం కాదు. ఇంకా ఇతర ప్రదేశాలలో నుంచి నివేదికలు ప్రభుత్వంవారికి అందలేదు.

విశాఖపట్టణం జిల్లా

27 వ తేది నాడు నాగావళి నది వరదలు ప్రారంభము అయినవి. అందువల్ల కొత్తవలస గ్రామం మునిగి పోవుట సంభవించవలవనే కారణంచేత ఆ గ్రామ ప్రజలను ఇతర గ్రామాలకు పంపించే ఏర్పాట్లు చేయబడినవి, నది వరదలుబాగా ఎక్కువ అయి 29 వ తేది నాటికి శ్రీకాకుళం ప్రాంతానికి కూడా ముంపు వచ్చింది. విశాఖపట్టణంలో చాలా భాగం,-తాలూకాఫీసు కూడా - వరద నీటిలో మునిగిఉన్నది. కాని ప్రాణనష్టము జరిగినట్లులేదు. ఆస్తి నష్టము చెప్పుకోతగినంత లేదు. విశాఖపట్టణం షట్ లైలునుండి హైడీలను చీపురుపల్లి లైనుకు మార్చినారు. ప్రభుత్వ ఖజానా రక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసి వచ్చినది.

వంశధారా నది పొంగుటవలన కూడా కళింగపట్నంకు దెబ్బతగిలింది.

అనకాపల్లి తాలూకాలో ఉన్న శారదానది పొంగుటవల్ల అనకాపల్లి పట్టణంలో కొంతభాగం మునిగిపోయింది. ప్రమాదవశాత్తు ముగ్గురు నీటిలో మునిగి చనిపోయినారు. పంట నష్టము వివరాలు ఇంకా తెలియు కీయబడలేదు.

శ్రీ వేదాంత దేశికర్ మంగళస్నానం

వడగళ్లైపత్రం వగైరాలపఠనం

దేవస్థానం కమీషనరు ప్రభృతులు కలుగచేసుకోకుండా ఇంజక్షన్

తిరుపతి, అక్టోబరు 31: స్థానిక శ్రీ గోవిందరాజస్వామి దేవళం లోని శ్రీ వేదాంత దేశికర్ మంగళస్నానం సందర్భంలో వడగలై పత్రం ... పఠించుటకు ... తిరుపతి దేవస్థానం కమీషనరు, పెద్ద జియ్యరుస్వామి, వారి ప్రతినిధులు, ... కలుగచేసుకొనకుండా నిరోధించుచు చిత్తూరు సబ్ జడ్జి వెంకటేశ్వర అయ్యర్ ఇంటెరిమ్ ఇంజక్షను ఇచ్చారు. ... మంగళస్నానం ... జరిగింది. ... అక్కడ ... బందోబస్తు ... స్వ. వి.

అమెరికా అణుశక్తి కమీషన్‌కు విస్తృతాధికారాలు

వాషింగ్టన్, అక్టోబరు 29: అమెరికా అణుశక్తి కమీషన్ తన పనులను త్వరత్వరగా సాగించడానికి ... అధ్యక్షుడు ట్రూమన్ ఈవేళ ఒక ... సంతకంచేశారు. ... అణుశక్తి యంత్రాగారాలను ... చేయడానికి నిర్ణయించింది.

యూరపు రాజ్యాల స్వేచ్ఛా వాణిజ్యం

ఆర్థిక సహకార సంస్థ చర్చ నిర్ణయాంశాలు

పారిసు, అక్టోబరు 30: మార్షలు సహాయ వ్యవహా[illegible] పాల్ హాఫ్మన్ [illegible] రాజ్యాల వారితో, "యూరపు దేశాలు పరస్పర సహకారం [illegible] సిద్ధంగా ఉన్నట్లు [illegible] చెయ్యాలి", అనడంచేత అక్టోబరు 31న ఇక్కడ యూరపు ఆర్థిక సహకార సంస్థ సమావేశం అవుతున్నది.

ఈ సమావేశంలో రెండు విషయాలు ప్రధానంగా చర్చించబడతాయి. ఒకటి, యూరపు వాణిజ్యంపై గల నిర్బంధాలు సడలించడం, రెండు, అమెరికా యూరపుల మధ్య క్రొత్త పథకం అమలు జరపడానికి బ్రిటిషు విదేశాంగ మంత్రి మిస్టర్ మార్క్ బ్రైస్ తయారు చేసిన ప్రణాళిక చర్చించడం.

ఈ సంస్థలో చేరిన దేశాలన్నీ కూడా తాము ఏయే వస్తువులపై దిగుమతి పై సెన్సులు ఎత్తివేయ నిర్ణయించినవో ఆ వస్తువుల జాబితాలు తయారు చేసినవి. 7 న్నర కోట్ల పౌనుల విలువగల దిగుమతి సరకుల జాబితాను బ్రిటను తయారు చేసింది. ఆర్థిక సహకార సంస్థకు చెందిన ఉన్నతోద్యోగులు ఈ జాబితాలను పరిశీలిస్తున్నారు. ఈ జాబితాలలో చేర్చబడిన వస్తువులు స్వేచ్ఛా వ్యాపారానికి చెందినవై ఉండాలనీ, వ్యాపారం జరగని వస్తువుల జాబితాలు నామకార్థం తయారుచేస్తే వీలులేదనీ అమెరికా ప్రచార రాయబారి అన్నారు.

యూరపు ఆర్థిక సహకార కూటమిలోని బెల్జియం, లక్సెంబర్గు, స్విజర్లాండు పశ్చిమ జర్మనీలతో బ్రిటను స్వేచ్ఛా వాణిజ్యం జరపడంలేదు. ఇది అంతం గావాలని యూరపు ఆర్థికమండలి అధికారులు అన్నారు.

ద్రవ్యమారకం సులభంగా జరగాలనీ, వ్యాపార పరిమితులు హెచ్చించబడాలనీ, వస్తువుల రవాణా, పెట్టుబడుల రవాణా స్వేచ్ఛగా జరగాలనీ ఫ్రెంచి, బెల్జియము, డచ్చి దేశాలు సంయుక్తంగా ఒక ప్రతిపాదన చేస్తున్నవి.

నాలుగుమాసాల క్రితం జరిగిన సమావేశములోని మార్క్ బ్రైస్ తన నివేదికను ప్రవేశపెట్టి ఉండవలసింది. కాని క్రిప్సు డాలరు చర్చలు అడ్డువచ్చినవి.

యూరపులో ఉత్పత్తి అధికమయింది గాని వ్యాపారం పెరగ లేదనీ, ఆర్థికంగా పరస్పర సహకారం సాగించే ధోరణి లోపించిందనీ, ఆర్థిక సమస్యలు అమెరికా సహాయంతో పరిష్కారం కావటం లేదనీ మార్క్ బ్రైస్ నివేదిక చెబుతున్నది.

ఉత్పత్తి అధికం కావడంచేతనే చిక్కులు వచ్చినవనీ, దానితోబాటు ఆర్థిక సహకారంతో వస్తువుల పంపిణీ జరగాలనీ, లేనిచో యూరపు రాజ్యాల మధ్యా, అమెరికాతోను సంఘర్షణలు తప్పవనీ, ఇంత ఉత్పత్తి పెట్టుకొని వస్తువుల వాడకం తగ్గించుకోవడం సరియైన విధానం కాదనీ, ప్రపంచంలో [illegible] జీవన ప్రమాణాలు హీనంగా ఉన్న వాళ్లు ఉన్నంతవరకూ అధికోత్పత్తి ఒక సమస్య కారాదనీ, అధికోత్పత్తి ద్వారా వస్తువుల వినియోగమూ, జీవన ప్రమాణమూ పెరిగే మార్గాలు చూడాలని మార్క్ బ్రైస్ అన్నారు.

యూరపు, అమెరికాల అధికోత్పత్తి వినియోగించడమూ, దీనితో జనకపడి ఉన్న దేశాలకు సహాయపడడమూ, పలు ముఖ్య వ్యాపారాభివృద్ధికి గాను పెట్టుబడి మార్గాలు స్థాపన చేయడమూ గురించి ఆలోచించాలనీ, తన సూచనలు అమెరికాకూ యూరపు ఆర్థిక సహకార మండలికీ వచ్చినట్లయితే ఉత్పత్తి అధికం గా చేసే ఆస్ట్రేలియా, న్యూజీలాండు, దక్షిణాఫ్రికా కెనడాలను కూడా సమావేశానికి పిలవాలని ఆయన చెప్పారు.

ఒకే వస్తువుకు దేశంలో ఒక ధర, దేశాంతరాలకు విక్రయిస్తే మరొక ధర ఉంచడం గురించి విమర్శలున్నవి. ఒకే ధర ఉండాలనే విషయమై కూడా సమావేశంలో చర్చలు జరుగుతవి. [illegible] ఆరా చెయ్యడానికి [illegible] అమెరికాను [illegible] ప్రోత్సాహం, [illegible] అమెరికాలో [illegible] వాణిజ్య ప్రయత్నంలో ఈ సంస్థ [illegible] చర్చించబడతవి.

నిజాం నవాబుకు భరణంకింద సంవత్సరానికి 50 లక్షలు నిర్ణయం

హైద్రాబాద్ ఆర్థికమంత్రి ప్రకటన: 6 కోట్ల రూపాయల విలువవరకు వెండి అమ్మకం

హైద్రాబాదు, అక్టోబరు 30: హైద్రాబాదు మాతృక వార్షిక బడ్జెటును ప్రకటించిన అనంతరం, సంస్థాన ప్రభుత్వ ఆర్థిక మంత్రి సి. వి. ఎస్. రావుగారు ప్రశ్నలకు సమాధాన మిస్తూ, నిజాం నవాబుకు భరణం కింద సంవత్సరానికి 50 లక్షలు గా, ఆయన స్వంతఎస్టేట్లను స్వాధీనం చేసుకొన్నందుకు గాను నష్టపరిహారం కింద సంవత్సరానికి 25 లక్షలను యివ్వటానికి నిర్ణయించబడినదన్నారు. ఆయన కొడుకులకు, ఆయనమీద ఆధారపడి యున్న వారికి గాను సంవత్సరానికి మొత్తం 20 లక్షలు ప్రత్యేకించటానికి కూడా నిర్ణయం జరిగిందన్నారు. హాలీసిక్కా కరెన్సీని రద్దుచేసే విషయం, ఇండియాతో హైద్రాబాదు ఆర్థిక విలీనీకరణ సమస్యతో సంబంధించి యున్నదన్నారు. ఈ విషయం, కస్టమ్సు రద్దు సమస్య కూడ ప్రభుత్వ ఆలోచనలో నున్నవి. ఈ విషయాల మీద వచ్చే సంవత్సరం ఏప్రిల్ లోగా నిర్ణయాలు జరుగుతవా అన్నదానిని గురించి యిప్పుడే చెప్పటం సాధ్యం కాదన్నారు. ఇండియా నుండి వచ్చిన సివిల్ అధికార్లకొరకు ప్రత్యేకించబడిన 40 లక్షల రూపాయలను గురించి ప్రస్తావించి, శాంతిభద్రతల కాపాడుటకు వీరుండుట అవసరమనీ, వారు హైద్రాబాదులో శాశ్వతంగా ఉండరనీ అన్నారు.

6 కోట్ల రూపాయల విలువగల హైద్రాబాదు వెండి భారత రిజర్వుబ్యాంకు ద్వారా అమ్మకం చేయబడిందన్నారు. కొంత బంగారం కూడ అమ్మకం చెయ్యబడిందన్నారు. సంస్థానంలో ఆర్థిక సౌష్ఠవాన్ని సమకూర్చటానికి గాను ప్రభుత్వం వెండి బంగారాలను అమ్మవలసి వచ్చిందని ఆర్థికమంత్రి వివరించారు. రాయచూరు జిల్లాలోని హట్టి గనులనుండి బంగారమును త్రవ్వి ఎత్తటం యింకా ప్రారంభదశలోనే యున్నదనీ, యింతవరకు సుమారు 1800 ఔన్సుల బంగారం త్రవ్వి ఎత్తటమైనదనీ, ఇది పేలురకపు బంగారమైనట్లు తెలియవచ్చిందనీ అన్నారు. ఈ పరిశ్రమలో హైద్రాబాద్ ప్రభుత్వానికి 80% వాటాలున్నవన్నారు.

పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలనుండి పాకిస్తానుకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పోలేదన్నారు. అయితే బ్యాంకుల ద్వారా, యితరత్రా గానుసుమారు $2\frac{1}{2}$ కోట్ల రూపాయలు పాకిస్తానుకు తరలింపబడింది. వేరొక ప్రశ్నకు సమాధానమిస్తూ నిజాం సంస్థాన రైల్వేలు భారత రైల్వేలతో విలీనీకరణం చెయ్యటం, ఇండియాతో హైద్రాబాదు ఆర్థిక విలీనీకరణ సమస్య మీద ఆధారపడి యున్నదన్నారు.

ఆర్థికమంత్రి తన ప్రసంగమును కొనసాగిస్తూ, 1358 ఫసలీ ప్రారంభంలో రొక్కం నిల్వ 1002.78 లక్షలున్నదన్నారు. ఇందులో, లండన్ లోనున్న 228.6 లక్షలు కూడ చేరియున్నదన్నారు. ఈ రొక్కం విషయంలో భారత ప్రభుత్వం కోర్టుద్వారా తగు చర్యలు తీసుకొన్నదన్నారు. ఈ మొత్తం హైద్రాబాద్ మాజీ ఆర్థికమంత్రి మొయిన్ నవాజ్ జంగ్ పేర, లండన్ బ్యాంకులో నిల్వ చేయబడి యున్నది. ఈ ధనాన్ని హైద్రాబాద్ ప్రభుత్వపరం చేయటానికి బ్యాంకువారు సందేహించారు. అందుచే కోర్టు ద్వారా తగు చర్యలు తీసుకోవలసి వచ్చిందన్నారు. హైద్రాబాద్ సైనికాధికార పరిపాలనకు మొత్తం 14 లక్షలు ఖర్చు పెట్టబడిందన్నారు. ప్రభుత్వం స్టోర్సు పర్చేజ్ ఆఫీసు కొకనిని నియమించింది. ఆయా శాఖల అధికార్లతో కూడిన సంఘం యితనికి సలహానిస్తూ పనిచేస్తుంది. అని ఆర్థికమంత్రి వివరించారు. (స్వ. వి.)

హైద్రాబాద్ ఆర్థికమంత్రి ప్రకటన

ఇంతవరకు తెలిసినంతవరకు హైద్రాబాద్ లో ప్రస్తుతానికి మద్యనిషేధం అమలు జరుపబడే అవకాశం కనపడటంలేదని ఆర్థికమంత్రి అన్నారు.

ఏలూరు [illegible] కేసు విచారణ

నవంబర్ 5 కు వాయిదా

[illegible], అక్టోబరు 30: [illegible] కేసులో [illegible] విచారిస్తున్న ప్రత్యేక న్యాయవిచారణ సంఘం [illegible] సమావేశమై సోమవారం [illegible] కేసు విచారణను నవంబరు 5 కు వాయిదా వేశారు.

[illegible] కాంగ్రెసు [illegible] [illegible] వ్యక్తుల [illegible] [illegible] స్వామినాయుడు [illegible] న్నారు.

కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత సరిహద్దులు

ప్రత్యేక సంఘస్థాపనకు ఉభయ కాంగ్రెసు సంస్థల నిర్ణయం

పూనా, అక్టోబరు 30: కర్ణాటక, మహారాష్ట్ర కాంగ్రెసు సంఘములవారు నియమించిన సరిహద్దు ఉపసంఘములు రెండూ కలిసి ఈ వేళ ఒక సంయుక్త సమావేశం జరిపారు.

మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రములను యేర్పాటు చేయటానికి గాను అనువుగా, సరిహద్దున ఉన్న నగరాల విషయమై పరిశీలించి ఉభయరాష్ట్ర సంఘాలకూ తగిన సలహా లివ్వటానికీ, ఉభయ రాష్ట్ర సంఘాలూ ఒక ఒడంబడికకు రావటానికి సహాయ పడటానికి గాను ఉభయరాష్ట్రాల తరపునా ఒక పంచాయితీ సంఘాన్ని నియమించాలని సూచించారు. ఈ పంచాయితీలో మహారాష్ట్ర ప్రతినిధులిద్దరూ, కర్ణాటక ప్రతినిధులిద్దరూ వుండాలనీ అయినవారిని ఉభయరాష్ట్రాల కాంగ్రెసు అధ్యక్షులూ కలసి సంయుక్తంగా ఎన్నుకోవాలనీ కూడా సూచించారు.

ఉభయ సరిహద్దు సంఘాలూ తమపరి సంప్రదింపులు జరపుకొనేందుకు వీలుగానూ, అవకాశం చిక్కితే ఈ సంయుక్త ఒడంబడికను నవంబరు 14న తేదీలోపున కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గము ముందు, రాజ్యాంగ పరిషత్తు ముందు వుంచటానికి వీలుగానూ, ఈ పంచాయితీ నాటి నివేదికను నవంబరు 8 తేదీలోగా అందజేయాలని సిఫారసు చేశారు.

ఆంధ్ర, కర్ణాటక మహారాష్ట్రములను, విదిశ భూమి [illegible] ఏర్పరించే విషయమై, ఆయా కాంగ్రెసు సంఘముల అభిప్రాయములను, నవంబర్ 14న తేదీన విచారించుటకు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

కర్ణాటక మహారాష్ట్రముల మధ్య తగాయిదాకు కారణంగా వున్నవి కార్వార్, బెల్గాం, షోలాపూరులు, అక్కల్ కోటవర్గాల మరొక మూడు చిన్న నగరాలూ. షోలాపూరు తమ రాష్ట్రంలో ఉండాలనీ, తమకే రావాలంటున్నారు. మహారాష్ట్రులు షోలాపూరును గనుక వదులుకుంటే, కార్వారు బెల్గాములను తాము వదులుకుంటామని కర్ణాటకులు సరసత చెబుతున్నారు. కాని ఇందుకు మహారాష్ట్రులు అంగీకరించటం లేదు.

ఐక్య కర్ణాటక రాష్ట్ర నిర్మాణము

ప్రస్తుతము మైసూరును చేర్చ అయిష్టత

బెంగుళూరు, అక్టోబరు 30: వెంటనే సంయుక్త కర్ణాటకరాష్ట్ర నిర్మాణమునకు మైసూరు శాసనసభ కాంగ్రెసుపార్టీ వారు ప్రతికూలముగా నున్నారు.

సంయుక్త కర్ణాటకములో మైసూరును చేర్చుటకు సమయము మించు రాలేదని తెలుపు ఈ క్రింది తీర్మానమును సభ వారు నేడు ఆమోదించిరి:

"భాషారాష్ట్ర సిద్ధాంతమును నాధారముగా చేసికొని యేర్పరుపబడు సంయుక్త కర్ణాటకములో మైసూరును చేర్చుటకు ఇంకను సమయము రాలేదు. ఈసమస్య భారత రాజ్యాంగములో నిర్వచింపబడిన పద్ధతుల ననుసరించి, భారత రాజ్యాంగము అమలులోనికి వచ్చినతరువాత పరిష్కారము కావలసియున్నది."

సోమవారమునాడు ఈ తీర్మానము మైసూరు ప్రజాప్రతినిధిసభలో [illegible] వచ్చును.

మైసూరు భవిష్యత్తు రాజ్యాంగ విధానము భారత రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించుచుండుటచేత మైసూరు పరిషత్తు [illegible] చేయవలెనని ఒకతీర్మానములో స్పష్టం [illegible] సూచించెను.

ఈ విషయము విచారింప సభవారికి అవకాశము లేదని, ఆర్థికశాఖమంత్రి శ్రీ వాసప్పగారు ఆక్షేపణ గావించెను. [illegible] ప్రత్యేక ప్రొసీజరు [illegible] ఈ పరిషత్తు సమావేశమునకు [illegible] ఆక్షేపణ [illegible] ప్రతిపాదనను నిరాకరించెను.

కాంగ్రెసు ప్రాథమికసభ్యులను చేర్పించుటకు గడువు

నవంబరు 15 వరకు పొడిగింపు

మద్రాసు, అక్టోబరు [illegible]: కాంగ్రెసులో ప్రాథమికసభ్యులుగా చేర్పించు గడువును నవంబర్ 15 వ తేదీవరకు పొడిగించినట్లు [illegible] కాంగ్రెసులో యింకా చేరని [illegible] [illegible] అంగుళా [illegible] సభ్యత్వం కొరకు [illegible]

వాషింగ్టనులో భారత రాయబారి ఏర్పాటు చేసిన విందుకు వచ్చిన అమెరికాలోని హైకోర్టు రాయబారి జోసఫ్ డీ ఛాంగ్లస్ కు స్వాగతం చెప్తున్నారు పండిట్ నెహ్రూ.

కాంగ్రెసుతో రాజీపడడం తగదు

సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ ప్రకటన

కలకత్తా, అక్టోబరు 30: రాజ్యాంగ పరిషత్తులో ఏర్పడిన ఖాళీలను నింపే విషయంలో సోషలిస్టు పార్టీ కాంగ్రెసుతో రాజీపడటం తగదు అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ వేళ ప్రకటించారు.

[illegible] పరిషత్తులో ప్రవేశించి తమ ఆర్థిక, కార్యక్రమాన్ని దేశం ముందు వుంచుట తమకు అభిమతమే అయినా, అందులో సభ్యత్వం కావాలనుకున్నవారు కాంగ్రెసుచేత నియమించబడవలసే ఉన్నదని గనుక, సోషలిస్టు పార్టీ అందులో ప్రవేశించడానికి సుముఖంగా లేదని ఆయన తెలియజేసారు.

కాంగ్రెస్ లో ఆర్. ఎస్. ఎస్. ను చేర్చుకోడాన్ని గురించి మాట్లాడారు. ఈ ఆర్. ఎస్. ఎస్. భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న పాపాన పోలేదు. ఇప్పుడు అది ఏమన్నా సరిగా ఉంటూ అంటే, ప్రతీప శక్తులకు మద్దతు ఇస్తున్నది. కాంగ్రెసు కూడా ప్రతీపశక్తులను బలపరచదలచుకున్నది. కాబట్టి వారికి ఆహ్వానమిస్తున్నది అని ఆయన అన్నారు.

ఐక్య సోషలిస్టు సమావేశాన్ని గురించి మాట్లాడుతూ ఈ విషయంలో క్రొత్తగా తాను చెప్పేది ఏమీ లేదన్నారు. కొన్ని ప్రత్యేక విషయాలలో ఏ పార్టీతోనైనా సరే సోషలిస్టుపార్టీ చేతులు కలపడానికి సిద్ధంగా వున్నదని అంటూ, చిన్న చిన్న పార్టీలన్నీ ఏదో ఒకపక్షంలో చేరండే, ఐక్య సోషలిస్టుపార్టీ నిర్మాణాన్ని గూర్చి ఆలోచించవలసిన అవసరంలేదని ఆయన స్పష్టంచేసారు.

ప్రస్తుతం దేశాన్ని [illegible] ఆర్థికమైన అన్ని కష్టాలనుంచి గట్టెక్కడానికి సోషలిజంతప్ప మార్గంలేదు. దేశంలో సోషలిస్టు రాజ్యం ఏర్పడితేనే ప్రజల జీవిత ప్రమాణం పెరుగుతుందని సోషలిస్టులు ప్రజలకు నచ్చచెప్పాలి అని ఆయన తన ఉపన్యాసాన్ని ముగించారు.

విశ్వవిద్యాలయ [illegible] కార్మికుల సమావేశంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉపన్యాసం ఇచ్చారు.

రేడియో ప్రోగ్రాములు

నవంబరు 2 బుధవారం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-30 ఆర్. కమల పాట. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 ఉదయసంగీతం రికార్డులు. 8-30 మద్రాసు (బి) వలె. మ॥ 12-30 ఇ. ఆర్. పద్మనాభ భాగవతర్ ఫిడేలు. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 సినిమా సంగీతం రికార్డులు. 2-15 మద్రాసు (బి) వలె. [illegible] మద్రాసు (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీతం రికార్డులు. సా॥ 5-30 జి. వి. భావే పాట. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 ఎ. లక్ష్మి పాట. 7-0 ఎస్. రాజం ఫిడేలు. 7-30 ఎ. రామమూర్తి పాట. 8-0 మద్రాసు (బి) వలె. 8-30 [illegible] టి. పంకజ [illegible]. 9-0 ఆంగ్లమున వార్తలు. 9-15 [illegible] ఆంగ్లమున సంభాషణ. 9-35 [illegible] [illegible] రికార్డు 10 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగున వార్తలు. 7-15 ఎస్. వి. [illegible] రికార్డులు. 7-45 మద్రాసు (ఎ) [illegible]. 8-0 [illegible] వి. జానకి పాట. మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం. 12-30 మద్రాసు (ఎ) వలె. 1-50 తెలుగున వార్తలు. 2-15 టి. ఎస్. శ్రీనివాసన్ పాట. 4-0 టి. [illegible] కన్యాకుమారి పాట. 4-30 మద్రాసు (ఎ) వలె. సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె. 6-20 సాయం సంగీతం 8 కార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం. మనదేశంలో పంచదార పరిశ్రమ ప్రసంగం. విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణ వివరాలు. 7 తెలుగున వార్తలు. 7-15 అధ్యాత్మ రామాయణకీర్తనలు. 8 'నృత్యజీవన సరస్సు' తెలుగున రూపకం. రచన, జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి. 8-30 మద్రాసు (ఎ) వలె. 10 వి. జె? కారార్ వేణువు.

విజయవాడ

ఉ. 7 తెలుగున వార్తలు. 7-15 రాజం పుష్పవనం రికార్డులు. 7-30 రాయప్రోలు జానకీదేవి. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 గీతావళి. వి. ధర్మరాజు. 8-30 చల్లపల్లి పంచనదీశ్వరశాస్త్రి ఫిడేలు. మ. 1 తాళావనం రికార్డులు. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 వాద్యసంగీతం రికార్డులు. 1-50 తెలుగున వార్తలు. 4 చిత్రవాణి రికార్డులు. సా. 5-30 చల్లపల్లి పంచనదీశ్వరశాస్త్రి ఫిడేలు. 6 ఆంగ్లమున వార్తలు. 6-20 గీతావళి. టి. ధర్మరాజు. 7 తెలుగున వార్తలు. 7-15 మొహరం ప్రసంగం. 7-30 చిత్రవాణి రికార్డులు. 7-45 ప్రస్తుతవిషయము ప్రసంగం. 8 [illegible] కృష్ణమూర్తిశాస్త్రి వీణ. 8-30 రాయప్రోలు జానకీదేవి పాట. 9 ఆంగ్లమున వార్తలు. 9-15 ఫిల్ము రికార్డులు. 9-35 మద్రాసునుండి రిలే.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 31:

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి ఎక్స్చేంజి సేల్సుటాక్సుతోసహా రు. 76-12-0 పెట్లా బంగారు తులం 115-12-0 మూసబంగారం 118-12-0 సీమవెండి తులం 100-కి (రెడీ) 169-0-0 వెండి తులం 1 కి 1-12-0

వేరుసెనగ: (581 పౌ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు) మెషీన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు క్రొత్తది రు. 160 162 వేరుసెనగనూనె ఎక్సుపెల్లర్ (వివరాలు)

8, 5% ఎఫ్. ఎఫ్. ఎ. 372 నా. నవంబరు అంత్ డెలివరీ రు. 350-0-0 నా. కొంకణానూనె (87 పౌన్లు గల డబ్బా) ఒకటికి రు. 34-12-9, కొచ్చిన్ 24-0-9 పినాంగు.

ఆముదం

కాండి 500 పౌనులుగలది రు. 295-0-0

పంచదార

ప్యారి (2 అంపరు)	రు. 91-14-6
చక్కెర చిల్లరధర వీశె 1-కి	1-4-9

న్యూయార్కు దూది

న్యూయార్కు, అక్టోబరు 29:

డిసెంబరు 29.85 / 29.85 మార్చి 29.84 / 29.81 మే 29.83 / 29.83 జూలై 29.44 / 29.45 అక్టోబరు 27.91 27.91 డిసెంబరు 27.84 / నా. మార్చి 27.80 / నా.

మిడ్లింగ్	హాజరు	30.15
డిసెంబరు	(కనిష్ఠధర)	29.87
	(కనిష్ఠధర)	29.82

హరికథా కాలక్షేపం

మద్రాసు అక్టో. 30 [illegible] రాత్రి 9 గంటలనుండి 11 గంటలవరకు. [illegible] రామన్ వీధిలో చైతన్య [illegible] [illegible] [illegible] సంస్కృతాన్ని [illegible] తెలుగులో హరికథా [illegible].

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras.